

రైతులందరికీ వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి 2



# నిజం చెప్తాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక



ఆసుపత్రి నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన 3



సూర్యాపేట శనివారం 21-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 208 పేజీలు: 4 వెల: రూ.1/-


## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా
# నిబంధనలు



- 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- మూడు వర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం
- తెలంగాణ కేబినేట నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

హైదరాబాద్,సెప్టెంబర్20(నిజం చెపుతాం :హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీని వాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడి యాకు వెల్లడించారు. చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్‌ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరా బాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేసిటన్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇంకా 9 కిలోమీటర్లు సొరంగం పూర్తి చేయాల్సి ఉందన్నారు. 20 నుంచి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్న ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు.నల్గొండ జిల్లా ప్రజలకు మంచి రోజని.. కేసీఆర్ అసెంబ్లీలో ఎస్ఎల్బీసీ గురించి వ్యంగ్యంగా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎ÷–లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్బీసీ అని వెల్లడించారు. గతంలోనే మేనిఫెస్టోలో ఎస్ఎల్బీసీ పూర్తి చేసి పొలాలకు నీళ్లు ఇస్తామని చెప్పామన్నారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా తనను అమెరికా పంపి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించేలా చేశారన్నారు. మిషన్ భగీరథలో నల్గొండ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.



# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'

- ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన
- ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం
- జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు
- కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి

ఒంగోలు,సెప్టెంబర్20నిజం చెపుతాం

ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక తప్పదు

### కడియంకు బుద్ధి చెప్పడం ఖాయం: కెటిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్20((నిజం చెపుతాం :త్వరలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పైన మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పార్టీ మారిన ప్రస్తుత ఎంఎల్ఎ కడియం శ్రీహరిపైన అనర్హతవేటు ఖాయమని పేర్కొన్నారు. త్వరలోనే స్టేషన్ ఘనపూర్‌కు ఉప ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యతో శుక్రవారం కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపైన తాటికొండ రాజయ్య పలు సలహాలు, సూచనలు కెటిఆర్‌తో పంచుకున్నారు. పార్టీని మోసం చేసి, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్థంతో పార్టీ మారిన కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్‌పూర్‌లో ఓడించేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా రాజయ్య తెలిపారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులన్నీ కడియం శ్రీహరికి బుద్ధి చెబుతాయన్నారు. ఇప్పటికే తాటికొండ రాజయ్య గారిని స్టేషన్‌ఘన్‌పూర్ ఎన్నికల అభ్యర్థిగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన నాయకత్వంలో మరోసారి స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జెండాను ఎగురవేస్తామని కెటిఆర్ అన్నారు. పార్టీని మరింతగా సంస్థాగతంగా నిర్మాణం చేయడం కోసం త్వరలోనే నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులతో త్వరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఒక విస్తతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న మండల పార్టీ నాయకులతో మాట్లాడి తేదీలను నిర్ణయించాలని కెటిఆర్ రాజయ్యకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ స్వార్థంతో పార్టీని వీడిన కడియం శ్రీహరికి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాయని ఈ సందర్భంగా కెటిఆర్ పేర్కొన్నారు.

# పని ప్రదేశాల్లో స్వేచ్ఛ ఉండాలి

- అన్యాయమనిపిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి
- మహిళా సదస్సులో మంత్రి సీతక్క

హైదరాబాద్,సెప్టెంబర్20(నిజం చెపుతాం

తమకు జరిగిన లేదా జరుగుతున్న అన్యాయాలపై మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని మంత్రి సీతక్క అన్నారు. ఇలాంటివి దాచుకోవడం వల్ల మరిన్ని ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. సీఐఐ ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నాయకత్వం అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇఇశ

# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

- తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది
- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు



ముంబయి,సెప్టెంబర్20 (నిజం చెపుతాం

కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు.

గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్య్ర పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

### ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

### నివేదిక ఇవ్వాని కోరని జెపి నడ్డా

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(నిజం చెపుతాం

తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహరంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏమాత్రం క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. 'వైకాపా ప్రభుత్వంలో హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో నాసిరకం వస్తువులతో పాటు జంతువుల కొవ్వు వినియోగించారనే ఆరోపణలతో చెలరేగిన దుమారంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు.

# రైతులందరికీ వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20(నిజం చెపుతాం)

ప్రభుత్వ విధివిధానాల ప్రకారం అర్హత ఉన్న చాలామంది రైతులకు నేటికీ రుణమాఫీ కాక అధికారుల చుట్టూ, బ్యాంకులో చుట్టూ తిరిగి తిరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశానికి నర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలులో మాత్రం ఇంకా రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మందికి పైగా రైతులకు రుణమాఫీ అందలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రుణాలు 31 వేల కోట్ల రూపాయలు రైతులకు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం17 వేల కోట్ల రూపాయలు మాఫీ చేశారని ఇంకా 14 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి,జిల్లా కలెక్టర్ ప్రయత్నించాలని ఆయన సూచించారు. రైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని,బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని,వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని,కుటుంబంలో ఎక్కువ ఉన్నారని,పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలతో లక్షలాది మందికి రుణమాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి రైతులను రుణ విముక్తులను చేయాలని సూచించారు. గత ప్రభుత్వము రైతుబంధు కింద పంట సహాయము అందిస్తే ఈ ప్రభుత్వము రైతు భరోసా కింద పంట సహాయము అందిస్తానని చెప్పి వాన కాలపు పంట కోత దశకు వచ్చిన నేటికీ ఎవరికి పంట సహాయము అందించలేదని ఇప్పటికైనా వెంటనే రైతు భరోసాను కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసి నారు. ఇంకా సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జ్యోతి,మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి,కలుకూరు బిక్షపతి,సిలువేరు లాలయ్య,పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రాజపేట,సెప్టెంబర్20(నిజంచెపుతాం)

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏడాది ఎంపికైన మండల స్థాయి 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శిరోమణి లను ఎంఈఓ జంగిటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువ, జ్ఞాపిక,పూలమాల లతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు అభినందన స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు. కార్యక్రమానికి ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో జనస్తాన్ పల్లి అడ్డ రోడ్డు నుండి గుండ్రోరి గూడెం వరకు బిటి రోడ్డు



మునుగోడు సెప్టెంబర్ 20 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని జమస్తాన్ పల్లి అడ్డ రోడ్డు నుండి గుండ్లోరిగూడెం వరకు (1.5%ఎవి% ) రూ.ఒక కోటి పదిహేను లక్షల తో మంజూరు అయిన బీ.టీ. రోడ్డు పనులు ఈ రోజు ఉదయం ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో ఈర్ల సత్తయ్య, జంగిలి నాగరాజు, బొల్లం మహేష్,వర్రె సింహాద్రి,గడగోటి నవీన్, సాగార్ల వెంకన్న,బొల్లం నగేష్, బొల్లం శ్రీశైలం, పల్లె బోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు... మా గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చినందుకు ఎమ్మెల్యే శ్రీ. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మా గ్రామ ప్రజలందరికీ తరఫున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## మునుగోడులో బిజెపి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



మునుగోడు సెప్టెంబర్ 20 (నిజం న్యూస్): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కేతపల్లి జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతే పాక లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, కిసాన్ రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖమ్మం పాటి నరసింహ, యువమోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల వీరేశం, యువ మోర్చా మండల అధ్యక్షులు కారింగు అనిల్, ప్రధాన కార్యదర్శి సాయి, కిసాన్ మోర్చా కొండ మల్లేష్, బూత్ అధ్యక్షులు వేముల శ్రీరంగం, జక్కల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీశైలం జలాశయం ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనుల పరిశీలన పాల్గొన్న బిఎల్ఆర్





మిర్యాలగూడ సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)

శ్రీశైలం జలాశయం నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 టీఎంసీల నీటిని అందించేందుకు నిర్మిస్తున్న 40 కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను ఈ రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బీ మంత్రి కోమటి వెంకట్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సందర్శించారు. అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ దిగువన నిర్మిస్తున్న ఈ టన్నెల్ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.రూ.4600 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును సెప్టెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గడువును నిర్దేశించి, పనులు వేగంగా పూర్తిచేయాలని నీటిపారుదల సి ఈ మరియు ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ జె పి అసోసియేట్స్‌ను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, వంశీ కృష్ణ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చితే ఉద్యమిస్తాం యధావిధిగా కొనసాగించాలని ఆర్య వైశ్యులు భారీ ధర్నా

### ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20(నిజం చెపుతాం)

తెలుగు విశ్వ విద్యాలయం పేరును, సియం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాప రెడ్డి, తెలుగు విశ్వ విద్యాలయంగా మార్చే కుట్ర చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆలోచనను వెంటనే విరమించుకోవాలని అందుకు ఆర్య వైశ్య సంఘం భువనగిరి, వాసవి క్లబ్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు,ఆర్య వైశ్య పురుషోత్తముడు, అమరజీవి పొట్టి శ్రీరాములు,ప్రాణ త్యాగం తో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం,వారి పేరు మీదా 1985 డిసెంబర్ 2వ తేదిన ప్రత్యేక శాసభ సభ చట్టం 27 ద్వార హైదరాబాద్ లో స్థాపించ పడిందని అన్నారు. ఆర్య వైశ్య సోదరులు అందరు తెలుగు విశ్వ విద్యాలయమునకు పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని, కోరుతూ,ఆర్య వైశ్య సోదరులందరు,స్థానిక గంజ్ మార్కెట్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహమునకు నివాళిలు అర్పించి,నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయము నకు నినాదాలతో ర్యాలీగా బయలు దేరి,జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ మెమోరాండం సమర్పించడమైనది, ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం,భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, చీకటిమల్ల రాములు, చందా మహేందర్ గుప్తా, చెన్న మహేష్,మనోహర్, చింత రవి,నూనె వెంకటేశ్వర్లు,మంచి కంటి రవి,ఆర్య వైశ్య ప్రముఖులు మంచికంటి వెంకటేశం,పోలా శ్రీనివాస్,జిల్లా వెంకటరమణ, పొద్దటూరి నాగేందర్,చంద్ర శేఖర్,చంద్ర శేఖర్, లక్ష్మణ్,కుంచం భాస్కర్, ప్రభాకర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఆటల విజయోత్సవంలో బహుమతుల ప్రదానం

మిర్యాలగూడ సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలంలో నిన్న, ఈ రోజు జరిగినటువంటి %హా+ఖీ% ఆటలలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. వారి వెంట ఎంఈఓ బాలాజీ, స్థానిక కౌన్సిలర్ రవి నాయక్, బహుమతుల దాత నవీన్ హాజరు అయ్యారు. ప్రధాన, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ, కౌన్సిలర్ రవి, బహుమతుల దాత నవీన్ గారిని సన్మానించడం జరిగింది. ఈ వేడుకలో పి ఈ టి లు, పిడి లు, ట్రస్మ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ంం






# ఆసుపత్రి నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన








మిర్యాలగూడ, సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)
మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ట్యాంక్ తండాకు చెందిన మౌనిక (28) చికిత్స పొందుతూ మృతిచెందింది. నాలుగు రోజుల క్రితం మౌనిక డెలివరీ కోసం శిరీష ఆసుపత్రికి రాగా, ఆపరేషన్ కోసం మత్తు ఇంజక్షన్ ఇచ్చినప్పుడు రక్తపోటు (బీపీ) అధికమై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు సమాచారం. శిరీష ఆసుపత్రి యాజమాన్యం మెరుగైన వైద్యం కోసం మౌనికను అపోలో ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మౌనిక మృతిచెందింది.ఈ ఘటనపై బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టి, డాక్టర్ నిర్లక్ష్యమే మృతికి కారణమని ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులు రోగులను సరైన సమయంలో పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా, మూడు నాలుగు రోజులు ఇక్కడే ఉంచుకొని డబ్బులు పిండుకోవడం, పరిస్థితి సీరియస్ అయిన తర్వాత మాత్రమే హైదరాబాద్ లేదా ఇతర పెద్ద ఆసుపత్రులకు తీసుకెళ్లమని చెప్పడం అనేకసార్లు జరుగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. మౌనిక విషయంలోనూ ఇదే జరిగిందని, డాక్టరుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగిన తర్వాతే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయన్న ప్రజల ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని నియంత్రించారు. మరింత సమాచారం కోసం విచారణ కొనసాగుతోంది.

## భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్,సెప్టెంబర్ 20(నిజంచెపుతాం):
చౌటుప్పల్ మున్సిపల్ లక్కారంలోని పోలింగ్ బూత్ నెంబర్ 54,55 లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డిలు విచ్చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ ప్రపంచంలో భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రజాదరణ గల పార్టీ అని,ప్రతి కార్యకర్త కూడా ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదును ఒక పండగలా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలలో 10 నెలల కాలంలోనే వ్యతిరేకత ఏర్పడినదని,బిఆర్ఎస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని, ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నరని, అందుకే గత పార్లమెంట్ ఎన్నికలలో అధికార పార్టీతో సమానంగా బిజెపికి ఎనిమిది సీట్లు వచ్చాయని,రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లు బిజెపికి ఓటు వేయడానికి సన్నద్ధంగా ఉన్నారన్నారు.కాబట్టి మున్సిపాలిటీలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, దర్శనం వేణు, బత్తుల జంగయ్య గౌడ్,ఆలే చిరంజీవి,ఉడుగు వెంకటేశం గౌడ్,కైరంకొండ అశోకు,దాసోజు బిక్షమాచారి,ఉబ్బు బుచ్చయ్య,కట్ట కృష్ణ,ఉప్పు ఆంజనేయులు,పాలెం అశోక్,కానుగు కొండల్, కానుగు శేఖర్,ఆవుల మల్లేశం, గుండెబోయిన లింగస్వామి,ఆకుల అనంతరెడ్డి,ఆకుల శ్రీనివాసరెడ్డి, సురుకంటి భూపాల్ రెడ్డి,పగిడోజు శివ చరణ్ చారి, గుండెబోయిన శంకర్ యాదవ్ ,గుండెబోయిన లింగస్వామి,లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్స్ అందజేత



ఆలేరు సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజి గ్రామంలో సెప్టెంబర్ 12వ తేది న అయిల కరుణాకర్ అనారోగ్య కారణం చేత మరణించడం జరిగింది.అతడి స్నేహితుడి జ్ఞాపకార్థంగా పదవ తరగతి 2017 -18 బ్యాచ్ స్నేహితులు అదే గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు బోజన ప్లేట్స్ జ్ఞాపకార్థంగా అందించారు.ఈ కార్యక్రమంలో కంతి విక్రమ్ ,కే.సాయి కుమార్,ఎం.ఉదయ్, కే.విక్రమ్,పీ.శ్రీకాంత్, పీ.ఉదయ్, జీ.కనకరాజు,కే.గోపి, బి.కళ్యాణ్, చరణ్,పీ.అనిల్ కుమార్,కే.ప్రశాంత్, వై.రామ్, సిహెచ్.ఎలేందర్ ,కే.నందిని, ఏ.హేమలత,బి.ప్రవళిక, కే.సౌమ్య, పాఠశాల స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మందోళ్లగూడెం, సింగరాయచెర్వు గ్రామలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్ సెప్టెంబర్20(నిజం చెపుతాం):
చౌటుప్పల్ మండలంలోని మందోళ్లగూడెం, సింగరాయచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో గల బూత్ నెంబర్ 10,11 బూత్ అధ్యక్షులు సప్పిడి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కేతపల్లి జనార్దన్ రెడ్డి,నల్గొండ బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో సభ్యత్వాన్ని తీసుకొని పార్టీకి అండగాఉండాలని కోరారు."గ్రామ పంచాయతీల అభివృద్దే దేశం యొక్క లక్ష్యమని" తెలిపారు.అనంతరం బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోనే సభ్యత్వ నమోదులో చౌటుప్పల్ మండలం అగ్రగామిగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా ప్రజాసమస్యలు తీర్చడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగస్వామి, ఉపాధ్యక్షులు డి.వేణు, అశోక్ గౌడ్,ఓబీసీ మోర్చా పి.శ్రీనివాస్,ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పబ్బతి శేఖర్,ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి రాధారపు సత్తయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రవి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బీజేవైఎం జిల్లా స్పోర్ట్స్ కన్వినర్ బాతరాజు వెంకటేష్.మండల కార్యదర్శి టి.శ్రీనివాస్ నాయకులు ఎం.వెంకటరెడ్డి,వై. సత్తయ్య,ఎం.బీరప్ప బి.మల్లేష్,కే.వికాస్, జి.రాజు,అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊకోండి నుండి పులి పల్పుల వరకు వీటి రోడ్ శంకుస్థాపన



మునుగోడు సెప్టెంబర్ 20 (నిజం న్యూస్):
మునుగోడు శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ఈరోజు ఊకోండి %శ% రోడ్డు నుండి పులిపలుపుల వరకు లి2.6 కిలోమీటర్లు అంచనా విలువ 2.3500000 రెండు కోట్ల 35 లక్షలతో మంజూరైన బీ.టీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, %ణజు% నాగేశ్వర రావు, %ూజు% సతీష్ రెడ్డి, పందుల అంజయ్య, ముక్తార్ పాషా, బొలుగురి సాలయ్య, మునుగోటి యాదగిరి, సింగం వెంకన్న, కంభంపాటి రాజశేఖర్, పగిడిమర్రి వెంకట చారి, పాలకూరి నరసింహ, కంభంపాటి రవి పాల్గొన్నారు...

## మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**లబ్ధిదారులకు గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత**



యాదగిరిగుట్ట, సెప్టెంబర్20(నిజంచెపుతాం)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళ జీవితంలో కొత్త వెలుగులు నింపుతోందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే కార్యాలయంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్మన్ సుధా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, సాదువెల్లి మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి,బందారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 20,(నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుజ్జ గ్రామంలోబిజె పి,మండల శాఖ అధ్యక్షులు సురివిరాజు గౌడ్, ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శక్తి కేంద్రం పరిధిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సభ్యత్వ నమోదు పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ కేతేపల్లి జనార్దన్ రెడ్డి గారి చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.దేశ చరిత్రలో అసాధ్యాలను సుసాధ్యం చేసిన బిజెపికి, భారతదేశాన్ని వికసిత్ భారత్ గా మార్చాలని కంకణం కట్టుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ,కి మద్దతుగా నిలవాల్సిన అవసరాన్ని వివరించడంతో పాటు బిజెపి సభ్యత్వాన్ని ముమ్మరంగా నిర్వహించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,సభ్యత్వ ప్రముఖులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,బండమీది కిరణ్ కుకుడాల మహేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి కిరణ్ వెలిజాల శీను,తదితరులు పాల్గొన్నారు.

## మెడలోంచి బంగారు గొలుసు లాక్కెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

చౌటుప్పల్,సెప్టెంబర్ 20(నిజం చెపుతాం):
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బంగారు గొలుసు లాకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి సుమార 08.30 గంటల సమయంలో చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ ముందుగల ఇండోర్ స్టేడియంలో పాత బడిన భవనం వద్ద మిర్యాలగూడ మండలం ఐలాపురం తండకు చెందిన తేజవట్ కళ్యాణ్,హెూస్టర్ ల్యాబ్ లో ప్రైవేటు ఉద్యోగికాగా ఫైర్ స్టేషన్ దగ్గర, వలిగొండ రోడ్డు చౌటుప్పల్ తన స్నేహితురాలు తో మాట్లాడుతుండగా అంతలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి మీరు ఇక్కడ ఎందుకు ఉన్నారని వారిని కొట్టి,మెడలో ఉన్న 16 గ్రాముల బంగారు చైన్లు తీసుకొని అక్కడ నుండి పోయినారు.ఈ విషయములో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దారు తేజావత్ కళ్యాణ్ దరఖాస్తు ఇవ్వగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు .

## కట్టెపోయిన వారి నూతన పట్టువస్త్రాలంకరణకు హాజరై చిన్నారులను దీవించిన తిప్పన



మిర్యాలగూడ సెప్టెంబర్ 20 (నిజం న్యూస్)
మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ సాయినాథ్ ఫంక్షన్ హాల్ లో గూడూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ కట్టెపోయిన పాపారావు మనవడు, మనవరాలు నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక సందర్భంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి నూతన వస్త్రాలు ధరించిన చిన్నారులను ఆశీర్వదించారు.కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీలతవిక్టర్, చిమట రవి యాదవ్, చామర్తి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# ఇదిగో సిఫారసు లేఖ..మీకో కానుక

## వంచుల పంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం""అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొతవీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ( సెప్టెంబర్ 20)

ఈరోజు జికె వీధి మండలం, వంచుల పంచాయితీ, వి చెరపల్లి గ్రామంలో సెక్రెటరీ రాజ్యలక్ష్మి అధ్యక్షతన "ఇది మంచి ప్రభుత్వం"""అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫిసర్ పిఆర్ జేఈ జ్యోతిబాబు హాజరయ్యారు , కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం అమలుచేసిన పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ సమావేశానికి కూటమి నాయకులు పొత్తూరు కొండలరావు (మండల ప్రధాన కార్యదర్శి) ముర్ల కోటేశ్వరావు (తెలుగు యువత అధ్యక్షుడు), ముర్ల భూపతి (యూనిట్ ఇంఛార్జి) అరాడ గాబ్రియేల్ ( యువ నాయకులు), సచివాలయం సిబ్బంది సింహాచలం ( అగ్రికల్చర్ అసిస్టెంట్), ఆదినారాయణ ( సర్వేయర్), సన్యాసిరావు ( వెటర్నరీ), శాంతి ( మహిళ పోలీస్) తో పాటు కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 20)

ఇది మంచి ప్రభుత్వం ఏర్పడి ఈరోజుతో 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లూరు జిల్లా జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయితీ రామగడ్డ గ్రామంలో మరియు దేవరపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే సర్పంచులకు నిధులు మరియు గౌరవం విలువ పెంచింది ప్రతి సర్పంచ్ తమ పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు వెళ్లి గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యలు పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది ఈ విషయంలో సర్పంచులు అందరూ గౌరవంగా అభినందిస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో ఈ వంద రోజులు చేపట్టిన మంచి పనులు గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కూటం నాయకులు మొట్టడం రామకృష్ణ లక్కే రామారావు సచివాలయం సిబ్బంది

## నరసింహారావు పేట తపాలా కార్యాలయం వద్ద ఆక్రమణలు



ఏలూరు సెప్టెంబర్ 20( నిజం పత్రిక ప్రతినిధి) : ఏలూరు నగరపాలక సంస్థ నరసింహారావుపేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కొందరు వ్యాపారస్తులు రోడ్ పై సిమెంట్ దిమ్మలు వేసి ఆక్రమించడంతో, ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలతో పార్కింగ్ చేయడంతో ప్రయాణికుల రాకపోకలకు పాద చారులకు ఆటంకం కలుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం రెడ్డీగా ఉండే నరసింహారావు పేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ కు వృద్ధులు, మహిళలు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. నగర ట్రాఫిక్, నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో..**



నేరేడుచర్ల20/ నిజం చెపుతాం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హై సేవ -2024 కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని నేరేడుచర్ల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఫ్రీడం పార్క్ నందు ఒక మొక్క అమ్మ పేరు మీద మొక్క నాటి కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగినది..ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, ఆర్పీలు మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఇదిగో సిఫారసు లేఖ..మీకో కానుక

- కీలక స్థానాల్లో పాగాకు యత్నం
- నేతలను కాకా పట్టి.. సిఫారసులతో సిద్ధం

ఏలూరు సెప్టెంబర్ 20( నిజం పత్రిక ప్రతినిధి) : ఉద్యోగుల బదిలీల పర్వం వాయిదాలు పడుతున్న కొద్ది సిఫారసు లేఖల డిమాండ్ పెరుగుతూ వస్తోంది. గ్రామస్థాయి వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి మొదలు కొని, జిల్లాస్థాయి అధికారుల వరకు పైరవీల కోసం ప్రయత్నిస్తున్నారు. తెలిసిన నేతల చుట్టూ తిరుగుతూ నచ్చిన చోట స్థానకలను కోసం సిఫారసులు చేయించుకుంటున్నారు. దీనిలో మరో వింత ఏమిటంటే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆ నేతలతో అంట కాగిన అధికారులు కూడా ఇప్పుడు ఓటమి ప్రజాప్రతినిధులను కాకా పట్టేయడానికి పావులు కదుపుతున్నారు.. కాసులిచ్చి అయినా సిఫార్సు లేఖలు పొందడానికి పావులు కలుపుతున్నారు. బదిలీల ప్రక్రియ ను ఈనెల 22 వరకు పొడిగించడంతో గతంలో ఒక నేతతో సిఫారసు చేయించుకున్న వారు కూడా ఇప్పుడు మరో ఇద్దరు, ముగ్గులు నేతల లేఖలను జతపరిచి ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. బదిలీల గడువు సమీపిస్తుండటం తో అన్ని శాఖల్లోనూ ఇదే తంతు నడుస్తోంది.

రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలలో కీలకమైన వీఆర్వో, పంచాయతీ కార్యదర్శుల పోస్టుల విషయంలో ఉన్నతాధికారులు తీవ్రమైన తలనొప్పులు ఎదుర్కొంటున్నారు. ఏలూరు జిల్లాలో గ్రేడ్ -1, గ్రేడ్-2 వీఆర్వోలు సుమారు 900 మంది ఉండగా, గ్రేడ్-1,2,3, కార్యదర్శులు సుమారు 500 వరకు ఉన్నారు. వీఆర్వోలు ఎంపీ మంత్రి నుంచి మూడేసి సిఫారసు లేఖలు కలెక్టరేట్ కు అందించారు. ఇప్పటివరకు 450 మంది రెండు కుమించి ఎమ్మెల్యే లేఖలను అందించినట్లు తెలిసింది. గత ఐదేళ్ల వైకాపా పాలనలో జేబులు నిండా సంపాదించుకున్న



వీఆర్వోలు ఇప్పుడు అవే డబ్బులను ఖర్చు చేసి కీలకమైన స్థానాల్లో పోస్టింగులు పొందడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని కొంతమంది ఆవేదన చెందుతున్నారు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లోని మారుమూల మండలాల్లో పనిచేస్తున్న అధికారులు ఎలాగైనా మైదాన ప్రాంతాల్లో సొమ్ములు దండిగా వచ్చే స్థానాల్లో పాగా వేయడానికి పాములు కదుపుతున్నారు. ముఖ్యంగా జలజీవన్ మిషన్ పనులు పెద్ద ఎత్తున జరగనుండడంతో మండల, డివిజన్ స్థాయిలో పోస్టింగులకు ప్రయత్నిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిధిలోని పంచాయతీరాజ్ శాఖకు నిధులు వెల్లువెత్తుతున్నాయి. వాటితో పనులు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. దీంతో సహాయ ఇంజనీర్, డి ఈ పోస్టుల్లో ప్రాధాన్య స్థానాల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. మండలాల్లో అత్యంత కీలకమైన తాసిల్దార్ పోస్టులకు ఇప్పటికే ప్రజా ప్రతినిధులు సిఫారస్ లేఖలు కలెక్టర్లకు అందజేశారు. వీటితోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మండలాల్లో విద్యుత్ శాఖ ఏఈ, లైన్ మెన్ లుగా పోస్టులు పొందడానికి ఈపీడీసీఎల్ ఉద్యోగులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు, సచివాలయం, వార్డుల్లో పనిచేసే వారు సైతం నివాసాలకు దగ్గర్లో విధులు నిర్వహించేందుకు లేఖలనే నమ్ముకున్నారు. ఈ క్రమంలో కొంతమంది నేతల లేఖలు ఇప్పిస్తామంటూ అందిన కాడికి దోచుకోవడం గమనార్హం.

ఎక్సైజ్ శాఖలో నూతనోత్సాహం

వైకాపా ప్రభుత్వంలో సబ్ పేరిట విభజనతో ప్రభావం కోల్పోయిన ఎక్సైజ్ శాఖ కూటమి సర్కార్ చేపట్టిన విలీన ప్రక్రియతో సరికొత్త కళ సంతరించుకుంది. ప్రభుత్వ మద్యం దుకాణాల ను రద్దుచేసి ప్రైవేటు వారికే అప్పగిస్తున్నట్లు రాష్ట్ర మంచి వర్గం ప్రకటన చేయడంతో బాగా ఆదాయం వచ్చే చోట పాగా వేయడానికి పావులు కదుపుతున్నారు. నేతల సైతం మద్యం వ్యాపారంలో వాటాలు పెడుతుండడంతో తమ చెప్పు చేతల్లో ఉండే వారి కోసం వెతుకుతున్నారు. ఎక్కువ మద్యం దుకాణం ఉండే ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం నియోజకవర్గం తో పాటు తీర ప్రాంత మండలాల్లో పోస్టింగ్ ల కోసం పోటీ పడుతున్నారు.

## పొన్నూరులో వరుస దొంగతనాలతో ప్రజలు బంబేలు..

- ఒక నెలలోనే నాలుగు చోరీ ఘటనలు..
- పనిచేయని పోలీసు యంత్రాంగం..
- అంతర్రాష్ట దొంగల ముఠా పనేనని అనుమానం..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి )20- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే వరుస దొంగతనాలు జరగటం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నిడుబ్రోలు ప్రాంతంలో ఒకటి ,తోటమ్మ తల్లి గుడి దగ్గర నగలు షాపు, స్థానిక లక్ష్మీ థియేటర్ ప్రక్కన రెండు ఆడితిల కార్యాలయాల్లో చోరీ, శుక్రవారం విద్యానగర్లో ఓ ఇంటిలో చోరీ ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. చోరీలు పట్టణ ప్రాంతంలో జరగటం పోలీసుల వైఫల్యం ప్రధానంగా కనిపిస్తుంది. పట్టణంలో పోలీసు వ్యవస్థ ఉందా! లేదా! అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం విద్యానగర్ లో జరిగిన చోరీలో 50 గ్రాముల బంగారం, 15 వేలు నగదు చోరీ జరిగినట్లు అర్బన్ సీఐ రవి కిరణ్ మీడియాకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం వేలిముద్రల సేకరించి విచారిస్తున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు ఆత్మహత్యాయత్నం

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)20- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామ శివారు పంట పొలాల్లో శుక్రవారం గుర్తుతెలియని ఇద్దరు ఆడ, మగ వ్యక్తులు పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. గ్రామస్తులు గ్రామ విఆర్ఏ కు విషయం తెలపగా వీఆర్వో చేబ్రోలు పోలీసులకు సమాచారం అందించారు. చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)20 సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం ఆరెమండ గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు కూటమి శ్రేణులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొని బాధితులకు నిత్యవసర సరుకులు అందించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు అద్దేపల్లి సురేష్, జనసేన పార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి శ్రీనివాసరావు, గరికపాటి సాయిబాబు, రామయ్య, శ్రీమన్నారాయణ, సైదులు, పాముల బాబు, గుర్రాల సాంబశివరావు ,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల స్థాయి బాల బాలికల క్రీడోత్సవాలు

- విద్యార్థులు చదువుతోపాటు ,క్రీడల్లో రాణించాలి.-
- హెచ్ఎం కరుణాకర్ రెడ్డి.



కోదాడ, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం)

కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు మండల స్థాయిలో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. చిలుకూరు తాసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి హాజీమ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అండర్ 14 ,అండర్ 17 బాల బాలికలకు 20, 21వ తారీకు రెండు రోజులు మొదటి రోజు బాలురులకు రెండో రోజు బాలికలకు క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడోత్సవ%శీ%లో సెలెక్ట్ అయిన క్రీడాకారులను డివిజన స్థాయికి పంపిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఈ క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో నైపుణ్యత సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచి నడవడిక, సమాజ సేవ, భక్తిశ్రద్ధలతో ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు, మండలానికి, దేశానికి గౌరవప్రదమైన ఉద్యోగ అభివృద్ధి సాధించాలని సూచనలు చేశారు. హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, పి ఈ టి లు సీతారామరెడ్డి, బ్రహ్మారెడ్డి, ప్రకాష్ ,శోభన్ బాబు, రేణుక మేడం,స్కూలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జానల్ దిన్న నూతన గ్రామపంచాయతీలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండుగ...



నేరేడుచర్ల 20 ని(జం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం జనాలదిన్నె గ్రామపంచాయతీలో గ్రామస్తులంత ఐక్యమత్యంతో కలిసి ఘనంగా ముత్యాలమ్మ తల్లికి ఏటమొక్కులు చెల్లించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఉపసర్పంచ్ గుండెబోయిన లింగరాజు తక్కెళ్ళ నాగార్జునమాట్లాడుతూ ప్రతి ఏటా సాంప్రదాయ బద్ధంగా ముత్యాలమ్మ పండుగకు గ్రామస్తులంత ఐక్యమత్యంతో కలిసి వేట మొక్కలను సమర్పించి పాడి పంటలు ఆయురారోగ్యాలతో గ్రామస్తులంతా సుఖశాంతులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటారని ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులుపాల్గొన్నారు.ం

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 20 :

ప్రజల సహకారం ఉంటేనే క్లీన్ అండ్ గ్రీన్ సాధ్యమవుతుంది అని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలోఅనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. అనంతపురం హౌసింగ్ బోర్డ్ లోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో కార్యక్రమం ఆయన పాలుగోన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ అధికారులు,పెద్ద ఎత్తున పాలుగోన్నారు. అనంతపురం టీడీపీ నేతలు మున్నా నగర రమేష్ మరియు కార్పొరేటర్లు హాజరయ్యారు. పార్కులో మొక్కలు నాటి, నీరు పోశారు. అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛతా హీ సేవా విజయవంత మవుతుంది. దేశం, రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటాలి.. దానిని సంరక్షించాలి అని,ముందు పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే.. ఎలాంటి సమస్యలు రావు అని చొప్పారు. అర్బన్ ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటండి అని,నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 20:

గురుకుల పాఠశాల బీసీఓ మురళీకృష్ణ ను సస్పెండ్ చేయాలని తెలియక ప్రజా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నే చిరంజీవి మాట్లాడుతూ.. పాఠశాల అడ్మిషన్లు అక్రమాలు జరిగాయని రెండు నెలల క్రితం ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.

# సిఆర్ఎంటి లు, ఆఫీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం**



పార్వతీపురం, సెప్టెంబరు 20(నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యా శాఖ పరిధిలో అమలు జరుగుతున్న విద్యా కార్యక్రమాలను సీఆర్ఎంటీలు పక్కా గా పర్యవేక్షణ చెయ్యాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. శుక్ర వారం మండల విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్ఎంటీలు, ఆఫీస్ సిబ్బంది తో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యా కార్యక్రమాలను పాఠశాలల్లో చక్కగా అమలు జరిగేలా సీఆర్ఎంటీలు తమ విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. డ్రాప్ ఔట్స్ ను పాఠశాల్లో చేర్పించడం, విద్యా శాఖ పరంగా అవసరమైన సమాచారం సేకరణ , స్కూల్ కాంప్లెక్స్ విషయాలు పరిశీలన, బడి తోట ప్రతీ పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆఫీస్ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా జిల్లా విద్యా శాఖ కు వారు కోరిన వివరాలను జాప్యం లేకుండా అంద చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈవో 2 కె శ్రీనివాసరావు, సీఆర్ఎంటి లు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)20-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం 7వ వార్డు డివిసి కాలనీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని వంద రోజుల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు



పార్వతీపురం, సెప్టెంబరు20(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు నుండి అక్టోబర్ వరకు నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు కార్యక్రమం లో భాగంగా కొమరాడ మండలం లో ప్రారంభమైన ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు చేస్తున్నట్లు,ఈ కార్యక్రమము లో భాగంగా ఈ రోజు రాజ్యలక్మిపురం పాఠశాలలో నేత్ర వైద్య సహాయకులు సన్యాసమ్మ నేత్రపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కొమరాడ మండలంలో ఈ నెలలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి తెలిపారు. దృష్టి దోషం వున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్ళజోల్లు పంపిణీ చేస్తామని అలాగే నేత్రాలకు సంబంధించి ఎటువంటి శస్త్ర చికిత్సలు ( మెల్లకన్ను, గాయాల వలన వచ్చే కేటరాక్ట్) అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటివరకు మండలం లో 2300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి 93 మందికి దృష్టి దోషం వున్నట్లు గుర్తించినట్లు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్



పార్వతీపురం, సెప్టెంబరు 20(నిజం చెపుతాం ప్రతినిధి) :

జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు. "పోలీస్ గ్రీవెన్స్ డే"లో భాగంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క సమస్యల గురించి (ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లా ఎస్పీ కు స్వయంగా విన్నవించుకోగా, ఎస్పీ సమస్యల తాలూకా అర్జీలను స్వయంగా స్వీకరించి, సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ(డిపివో) అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారంకు అవకాశం వున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# గోవాడ రోడ్డు సమస్య పై జిల్లా కలెక్టర్ కు మరియు టిడిపి ఇన్చార్జి దృష్టికి వినతి పత్రం





నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 20)

గూడెం కొత్తవిది మండలంలో సంకడ పంచాయతీ పరిధిలోగల ఎస్, కొత్తూరు జాతీయ రహదారి నుండి గోవాడ వరకు సుమారు 12 కిలోమీటర్లు రోడ్డును గతంలో మా అభ్యర్థన మేరకు తారు రోడ్డు మరియు మధ్య మధ్యలో బ్రిడ్జిలు మంజూరు చేయడం కొంతవరకు పనులు చేసి అసంపూర్తిగా వదిలి వేయడం జరిగింది గతంలో నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుండి మా ఊరు గోవాడ వరకు బస్సు సౌకర్యం కూడా ఉండేదని రోడ్డు పనులు కలవట్లు కొరకు మధ్య మధ్యలో గుంతలు తీసి అసంపూర్తిగా వదిలేయడం వలన బస్సు సౌకర్యం కూడా నిలిపివేశారని ఇదే రోడ్డుపై ఆరు గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారని గర్భిణీ స్త్రీలు రోగులు ఆసుపత్రికి వెళ్ళుటకు కనీసం 108 అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని మా సమస్య పరిష్కరించాలని ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పాడేరు జిల్లా కలెక్టర్ కు మరియు పాడేరు టిడిపి ఇన్చార్జి గిడ్డి,ఈశ్వరి కు వినతి పత్రం సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఉలం ఈశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర జర్త బాబురావు ం చిన్నబ్బాయి ముర్ల బాలరాజు గోవాడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం సెప్టెంబరు20 (నిజం చెపుతాం ప్రతినిధి) : సంక్షోభంలోనూ సంక్షేమం అందించి పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు పార్వతీపురం మండలం ములగ గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కలిసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర పరిస్థితులు వారికి వివరించారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయింది సందర్భముగా అందరిని కలుసుకొని కష్టసుఖాలు తెలుసుకోవాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అందర్నీ కలుస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు పెన్షన్లు వస్తున్నాయా జీవన పరిస్థితి ఎలా ఉంది వ్యవసాయం కులవృత్తుల వారు ఎలా ఉన్నారు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు ప్రతి పేదవానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని సంక్షోభంలోనూ అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజలకు అండగా చంద్రబాబు నాయుడు నిలిచారని ఎమ్మెల్యే వివరించారు .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చాలా మేర తాగునీరు ఉండేది కాదని చంద్రబాబు నాయుడు అప్పట్లో గిరిజన ప్రాంతాలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కిలారి శ్రావణ్ కుమార్ అన్నారు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో పాల్గొన్న ప్రజలను కలిసి వారి కష్టకాలు అడిగి తెలుసుకున్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పాలన రాష్ట్ర అభివృద్ధి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తీసుకుంటూ నిర్ణయాలు 100 రోజుల్లో సాధించిన అభివృద్ధి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు ,టిడిపి, జనసేన, బిజెపి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న మహిళలకు అండగా ఉంటాం

- **జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్,**
- **అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు.గంగులయ్య ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ :**



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 20)

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజవర్గం ప్రెస్ న్యూస్: వివరాల్లోకి వెళితే పాడేరు నియోజకవర్గం, పాత పాడేరు, పి.వో బంగ్లా బర్ల వీధి నివాసం ఉంటున్న వీరమల్ల, బ్రమ్మలింగం,డి /ఓ వీరమల్లు చిన్నమ్ములు న్యాయం కావాలని జనసేన పార్టీ నీ కోరిన బాధితురాలు తల్లి తండ్రులు...చిన్నమ్ములు విజయనగరం జిల్లా బొండపల్లి మండలం, కనిమేరక గ్రామం వై /ప్ /వల్లూరి.సతీష్ ను ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగింది... అయితే వాళ్ళ జీవన విధానం జరిగినప్పటికీ పాప, బాబు ఇద్దరు పిల్లలు పుట్టడం జరిగింది... అయినప్పటికీ వరకట్న వేధింపులతో, చిత్ర హింసలు గురిచేస్తూ, అనేక సందర్భాల్లో హత్య ప్రయత్నం చేస్తున్నారు అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.. సమాజంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించాలని జనసేన పార్టీ నీ కోరడం జరిగింది... ప్రేమించి వివాహం చేసుకున్న నాకు తగిన బుద్ధి చెప్తున్న ఈ సమాజానికి మహిళలకు అండగా అనేక చట్టాలు ఉన్నప్పటికీ మా లాంటి మహిళలు మనోవేదనకు గురవుతూనే ఉన్నారు అని వివరించారు...అలాగే అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడమే జనసేన పార్టీ లక్ష్యం అని బాధితురాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది...అలాగే పోలీసు శాఖ వారికి తెలియజేసి మీకు న్యాయం జరిగే విధంగా జనసేన పార్టీ నాయకులు ముందుకు వచ్చి భరోసా గా ఉంటామని తెలియజేయడం జరిగింది.. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం మన సంప్రదాయం అని, పెళ్లి చేసుకున్న భర్త చేతిలో చిత్ర హింసలకు గురవుతున్న మహిళలపై మహిళ సంఘాలు ఐకమత్యంగా అండి మహిళ కమిషన్ కి తెలియజేసి మహిళలకు మహిళలే అధిపరాశక్తి గా తోడు నిడగా అండి ఇలాంటి వరకట్న వేధింపులకు పాల్పడిన వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని.. మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ అనేక సమస్యలు మా దృష్టికి రావడం చాలా భాద కరం అని తెలిపారు... తక్షణమే అధికార్లు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం..అవసరం అయితే జనసేన పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకు వెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం అని హర్షం వ్యక్తం చేశారు... అలాగే జనసేన పార్టీ నీ నమ్మి మా దృష్టికి తీసుకు వచ్చి మా మీద నమ్మకం పెట్టుకున్న మీకు కచ్చితంగా అండగా ఉంటాం అని తెలిపారు..ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో వీరమల్ల బ్రమ్మలింగం, వీర మల్ల సూర్యవతి, వీరమల్ల కాలేబు. రాజు, భద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పాలిటెక్నిక్ కళాశాల ముందు ఫ్లోరింగ్ పనులను పరిశీలించిన వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 పాలిటెక్నిక్ కళాశాల ముందు గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహన లేని సిసి రోడ్లు వేయడం వల్లే పాలిటెక్నిక్ కళాశాల ముందు కళాశాల కన్నా సిసి రోడ్లు ఎక్కువ ఐ టూ లేపడం వల్ల పాలిటెక్నిక్ కళాశాల లోపలికి వర్షపు నీరు లోపలికి పోవడం జరిగింది అని అధికారులు ఎమ్మెల్యే కి తెలియజేయడం జరిగింది. ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చినప్పుడల్లా కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది ఇట్టి విషయం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే మేఘారెడ్డి వెంటనే స్పందించి గత పది రోజుల క్రితం అకాల వర్షాలకు ఎమ్మెల్యే పరిశీలించారు వెంటనే రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులకు ఆదేశించి వర్షపు నీరు లోపలికి రాకుండా వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశానుసారం అట్టి పనులను వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కలిసి ఫ్లోరింగ్ మరియు డ్రైనేజీ పనులు పరిశీలించి వెంటనే పనులు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ అధికారులకు ఆదేశించారు.

## మెడికల్ కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 శుక్రవారం మర్రికుంట శివారులో నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్టోబర్ నెలలో విద్యార్థులు రాబోతున్నందున ఒకటో తేది నాటికి బాలికల వసతి గృహం భవనాన్ని సకల సౌకర్యాలతో కూడినది అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులు దాదాపు పూర్తిఅయ్యాయని,ఫ్యాన్లు,ప్లంబింగ్ పనులు నడుస్తున్నాయని గడువులోపల వసతి గృహం వరకు అప్పగిస్తామని,తరగతి గదులు, మిగతా భవనాన్ని డిసెంబర్ చివరి నాటికి అపియాగించే విధంగా పనులు చేపడతామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఉన్న వసతి గృహ భవనాన్ని పరిశీలించారు. వసతి గృహ భవనానికి అవసరమైన మరమ్మతులు త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని రోడ్లు భవనాలు శాఖ డి.ఈ ను ఆదేశించారు. భవనం మరమ్మతులు పూర్తి అయితే భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావచ్చని తెలిపారు. వసతి గృహం ముందు భాగం, పరిసర ప్రాంతం అంతా శుభ్రం చేయించాలనిమున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ డి,ఈ సీతారామ స్వామి,ఎ.ఈ,వనపర్తి డి.టి. మధు, కాంట్రాక్టరు కలక్టర్ వెంట ఉన్నారు.

## నలుగురితో నవ్వుతూ ఉండే నవరమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు




దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 20 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 6వార్డులో మేకల నవరమ్మ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతృమూర్తి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇంటికి పెద్ద దిక్కుగా వుంటూ నలుగురితో నవ్వుతూ అందరిలో కలుపు గోల్పుగా పలకరిస్తూ మంచితనానికి మారుపేరుగా నిలిచిన పెద్దావిడ నవరమ్మ మృతి చెందడం పట్ల వార్డులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆర్థికంగా లేకపోయినా ఇతరుల కడుపులు నిండేలా ఉన్నదాంట్లో సాయం అందిస్తూ మనస్ఫూర్తిగా పలకరించే పెద్దావిడ కన్ను మూయడం కాలనీ వాసుల మనసు కలిచివేసింది. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పరామర్శించారు. పరామర్శించిన వారిలో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ కృష్ణా రెడ్డి, మేస్త్రి శ్రీను , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , శ్రీనివాసులు యాదవ్ , రవీందర్ రెడ్డి , రాములు రాములు సిమెంట్ , సాయిలు వనపర్తి కృష్ణారెడ్డి , బాలరాజ్ , శివకుమార్ , మహేష్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీ స్థాయి వాలీబాల్ విజేత శ్రీరాంపూర్




మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం చెప్తాం) సెప్టెంబర్ 20 సింగరేణి కంపెనీలెవల్లో జరిగే క్రీడలలో భాగంగా ఈరోజు శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం నందు వాలీబాల్ క్రీడను నిర్వహించటం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడలలో ముందుండాలని తెలియజేయడం జరిగింది క్రీడలు శారీరక మానసిక ఆనందాన్ని కలగజేస్తాయని సింగరేణి క్రీడలకు క్రీడాకారులకు ఎంతో గుర్తింపునిస్తూ ప్రోత్సహిస్తుందని తెలియపరచడం జరిగింది స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ అన్ని డివిజన్లు కలిసి ఆరు టీములుగా విభజించి వారికి క్రీడలు నిర్వహించడం జరిగింది ఇందులో శ్రీరాంపూర్ మొదటి బహుమతిని భూపాల్ పల్లి ఆర్జీ3 రెండవ బహుమతిని గెలుపొందడం జరిగింది వారిని బహుమతులు షిల్డ్ తో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సీఎంఓఏ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా ఎస్ఓటు జిఎం సత్యనారాయన ఆనేబుల్ సెక్రెటరీ సుజన్ పాల్ స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ కోఆర్డినేటర్ నరసయ్య టీం జనరల్ కెప్టెన్ శ్రీనివాస్ వాలీబాల్ కెప్టెన్ శ్రీరాంపూర్ చిన్నన్న సురేష్ రమేష్ కార్తీక్ రాజేశం నరేందర్ ప్రసాద్ సుద్దాల కిరణ్ తులసిరామ్ బెల్లం తిరుపతి శశి హరీష్ రాజకుమార్ మరియు వివిధ ఏరియాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు రిఫరీగా రమేష్ చారి సోమిత్ ప్రేమ్ కుమార్ వ్యవహరించినారు

## వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్20 శుక్రవారం ఉదయం కలక్టర్ క్యాంపు కార్యాలయంలో వరి కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సారి సన్న రకం వడ్లకు ప్రభుత్వం ద్వారా క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా ఇస్తున్నందున జిల్లాలో భారీగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామ పంచాయతీలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐ.కే.పి,ప్యాక్స్, మేప్మా వారికి కొనుగోలు కేంద్రాలు కేటాయించాలని సూచించారు. నాణ్యమైన వడ్లు తీసుకోవడంతో పాటు దొడ్డు రకం,సన్న రకం వేరు వేరుగా చేసుకోగలిగే విధంగా కొనుగోలు కేంద్రాల్లో పని చేసే సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి మండల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వడ్ల నుండి చెత్త, తాలు వేరు చేసేవిధంగా ఫ్యాన్ ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా వరి రకం పరిశీలించేందుకు మైక్రో మీటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ శాఖ దగ్గర ఉన్న తూకం యంత్రాలను తూనికలు కొలతల శాఖ అధికారి ద్వారా తనిఖీ చేయించి ధృవీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు. తేమ కొలిచే యంత్రాలను సైతం తనిఖీ చేయించి అవి సరిగ్గా పని చేస్తున్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మేరకు గన్ని బ్యాగులు,తాడ్పాలిన్ లు సమకూర్చుకోవాలని సూచించారు. అదనపు కలక్టర్ రెవెన్యూ యం,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లైఇర్ఫాన్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్,మున్సిపల్ కమిషనర్ పూర్ణాచందర్, తూనికలు కొలతల అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపాల్ పేట్,తాడిపర్తి గ్రామంలో జ్వరపీడిత సర్వే,ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



(నిజం న్యూస్) గోపాల్ పేట్ సెప్టెంబరు20జిల్లా అధనపు వైద్యాధికారి డాక్టర్.శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో తాడిపర్తి గ్రామంలో అనుమానిత జ్వరపిడిత సర్వే,మరియు ఫ్రైడే డ్రైడే, చేయిస్తూ ప్రజలకు హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ శ్రీనివాస్ జి మరియు %+%.సిద్ధగౌడ్ గారులు,హెల్త్ అసిస్టెంట్స్ శోభారాణి,నాగలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ గార్లు పలు సూచనలు ఇస్తూ చైతన్యపరచడం జరిగింది,ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యము కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగి, చికెన్ గునియా, వ్యాదులు రాకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటి వనరులైన నీటితొట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్త నీటిని పట్టుకోవలెను, దీనివలన దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చును, నివాస పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరిబోండాల్లో,వాడని ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పూల కుండీల్లో నిల్వచేసిన పాత టైర్లల్లో, ఎయిర్ కూలర్లల్లో పగిలిన మట్టి కుండల్లో, మట్టి చిప్పల్లో వాడని రుబ్బురోళ్లలో నిల్వ నీరు లేక వర్షపు నీరుచేరడంవలన వీటిలో దోమల సంతతి పెరిగి మనుషులను కుట్టడం వలన కీటక జనిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది, అలాగే ఈగల వలన అతిసారవ్యాది, టైఫాయిడ్ జ్వరం వచ్చే ప్రమాదం ఉంది, ప్రతిఒక్కరు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు ,వర్షాకాలం కాబట్టి గ్రామాలలో అపరిశుద్ధ పరిస్థితులు ఉండే అవకాశం ఉంది, కాబట్టి గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు గ్రామంలోని చెత్త మరియు మురికి నీరు నిల్వ లేకుండా పారిశుద్ధ్య పనులు నిరంతరం శాస్త్రీయ పద్దతిలో పూర్తిచేస్తే ప్రజలు వ్యాదుల బారిన పడకుండా ఆరోగ్యంగ ఉంటారని తెలియజేయనైనది, కార్యక్రమంలోఆశ కార్యకర్తలు,మరియు అంగన్వాడీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పాలమూరు రంగారెడ్డికి సంబంధించిన భూసేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20పాలమూరు రంగారెడ్డి,కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలు, రిజర్వాయర్ పనులకు ఇరిగేషన్ శాఖకు అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు అయ్యింది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంద్రాయపాకుల, కానాయపల్లి పునరావాస కేంద్రాల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన స్థలాన్ని సేకరించి లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. గణపసముద్రం రిజర్వాయర్ కు సేకరించాల్సిన స్థలానికి అవార్డు పాస్ చేయాలని సూచించారు. తెల్లారాళ్ళ పల్లి, బొల్లారం, శాపూర్, మామిడిమాడా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెగ్మార్క్ చేసిన భూమికి త్వరగా అవార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వనపర్తి పట్టణ బాహ్య వలయం రోడ్డుకు అవసరమైన భూసేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పి.ఎన్.పాస్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్ ఎస్. ఈ కేశవరావు, ఈ. ఈ మధుసూదన్, డి. ఈ లు, తహసిల్దార్ కిషన్ నాయక్, ఏ.డి.సర్వే ల్యాండ్ తదితరులు పాల్గొన్నారు.

## పీడిఎస్ యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభ పోస్టర్ విడుదల




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ( నిజం న్యూస్) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్ గార్డెన్ లో ఈనెల 27న నిర్వహించే పి డి ఎస్ యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించి , 50 ఏళ్ల స్వర్ణోత్సవ వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిచిన విద్యార్థి సంఘం పిడిఎస్ యు ,ఉస్మానియా గడ్డ మీద జార్జ్ రక్తంతో తడిసిన బిగి పిడికిలి పతాకం జె.సి. ఎస్. ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్, చాంద్ పాషా,స్నేహలత, రంగవల్లి, రమణయ్య, సాంబయ్య, తదితరుల త్యాగమయ చరిత్రతో విద్యార్థి ఉద్యమాన్ని ఉదతం చేసిన పిడిఎస్ యు కోట్లాది మంది విద్యార్థులకు మార్గదర్శకం అయింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పీడీఎస్ యూ .ఈ దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించాలని, విద్యార్థి ఉద్యమాలను కొనసాగించిన చరిత్ర పిడిఎస్ యు . ఈ తరుణంలో పిడిఎస్ యు ఏర్పడి 50 ఏళ్ల సందర్భంగా స్వర్ణోత్సవ సభను ఈనెల 27న నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ "ఎస్.ఆర్ గార్డెన్ " లో నిర్వహించే బహిరంగ సభను విద్యార్థులు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు మహేష్ ,రాజురమేష్ నాయక్ ,అనిల్ , తార ,పార్వతి ,స్వప్న ,వెంకటేష్ , నవీన్ ,గోవర్ధన్ ,నాగమ్మ ,హారిక తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పరిశీలించి ఏమైనా తప్పులు ఒప్పులు ఉన్నచో పరిశీలించి - మాజీ ఉపసర్పంచ్ అజీజ్



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు విన్నపం ఏమనగా మీ మీ గ్రామ పంచాయతి లలో ఓటర్ల జాబితా ఇప్పటికే మీ గ్రామ పంచాయతిలో ముసాయిదా ఓటర్ల జాబితాను మీ పంచాయతీ కార్యదర్శి వార్డుల వారీగా ఉంచినారు అట్టి ఓటర్ల జాబితాను పరిశీలించి ఏమైనా తప్పులు ఒప్పులు ఉన్నచో పరిశీలించి 21.9.24 నాటికి పంచాయతీ కార్యదర్శికి లేదా బి. ఎల్.ఓ లకు ఇవ్వగలరు అని అజిత్ సూచించారు.

### పరిశీలన చెయ్యాల్సిన అంశాలు.

1.ఒక కుటుంబానికి చెందిన అన్ని ఓట్లు ఆ కుటుంబం నివాసం ఉండే వార్డులోనే ఉన్నాయా లేవా. 2.ఇప్పుడు ప్రకటించిన ఓటరు లిస్టు ఎమ్మెల్యే ఎన్నికలది దీని తరువాత ఎంపీ ఎన్నికల్లో కొంతమందికి ఓటు వచ్చింది .వాళ్ళు ఎవరైనా ఉంటే వాళ్ళ వివరాలు. వార్డు వారీగా. 3.ఇప్పుడు గ్రామంలో ఉండి గత ఓటర్ లిస్టు లో పేరుండి. ఈ లిస్టు లో పొరపాటున రాని వాళ్ళు ఉంటే వార్డు వారీగా వాళ్ళ వివరాలు. పై విధంగా పరిశీలన చేసి 21.9.24.నాటికి మీ కార్యదర్శి లేదా బి.ఎల్.ఓ కు అందచేయగలరు.

## ప్రజా ఉద్యమాల పోరాట వనిత విమలక్క ను సన్మానించిన - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి సెప్టెంబర్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- హైదరాబాద్ లోని ఉప్పల వెంకటేష్ ఎస్. వి కార్యాలయంలో అరుణోదయ ఉద్యమకారిణి, పోరాట వనిత, ప్రజా సమస్యల పైన తన గళాన్ని బలహీన వర్గాల కోసం నిరంతరం ఉత్తేజ పరుస్తూ, తన గానంతో, తమ యొక్క కళాబృందంతో పోరాటం కొనసాగిస్తున్న విప్లవకారిణి విమలక్క ని మర్యాదపూర్వకంగా సన్మానించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ యువ నాయకుడు సిద్ధగోని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి



(నిజం న్యూస్)వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20 మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి తన 81వ పుట్టిన రోజు సందర్భంగా కానయపల్లి గ్రామములో వారి బంధువులు, స్నేహితులు, మిత్రులతో కలిసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రావుల రవీంద్రనాథ్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గాడిలా ప్రశాంత్ పాల్గొన్నారు

## లక్షలు పోతే సంపాదించుకోవచ్చు.. లక్షణాలు ఉన్న వ్యక్తులను కోల్పోతే సంపాదించుకోలేము

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 20 (నిజం న్యూస్: లక్షలు పోతే సంపాదించుకోవచ్చు.. కానీ లక్షణాలు ఉన్న వ్యక్తులను కోల్పోతే మాత్రం ఎప్పటికి తిరిగి సంపాదించుకోలేమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ అన్నారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వ్యక్తులను , వ్యక్తిత్వాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ పటుత్వాన్ని పెంపొందించుకునే అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గ్రామాల్లోనీ ప్రధాన సమస్యలు ప్రజల బాగోగులు తెలుసుకుంటూ నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ పార్టీ మనుగడను కొనసాగించే నాయకులకు గ్రామ సర్పంచులు అయ్యే అవకాశాలు కాంగ్రెస్ పార్టీ కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధిని పక్కన పెట్టి వ్యక్తిగత ప్రయోజనాలు స్వలాభం కోసం.. పార్టీ విలువలను తాకట్టు పెట్టి పదవుల కోసం పార్టీలు మారి వసూళ్ల కోసం వత్తాసు పలికే నాయకులకు సర్పంచ్ పదవి బాధ్యతలు కల్పించవదని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరుతున్నట్లు తెలిపారు. పార్టీ పదవుల్లో వుండి లక్షలు సంపాదించుకునే వారి కోసం కాకుండా.. గ్రామ ప్రజల పురాభివృద్ధే లక్ష్యంగా పనిచేసే వాళ్ళ కోసం సర్పంచ్ పదవి బాధ్యతలు కల్పించేలా చూడాలని కోరారు.

# జిఎం కార్యాలయం నందు స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0



రామగుండం సెప్టెంబర్ 20,నిజం న్యూస్. తేదీ:20- 9 - 2024 రోజున స్థానిక జీఎం కార్యాలయం నందు స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,ఎస్ ఓ టు జి ఎం ఎం రామ్మోహన్, 4.0ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు,అన్ని ప్రభుత్వరంగా సంస్థలలో సెప్టెంబర్ 16నుండి 30 వరకు, అక్టోబర్ రెండు నుండి 31అక్టోబర్ తేదీ వరకు, నిర్వహించడం జరుగుతుంది.పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.కాలనీ సుందరీ కారణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని,గాంధీజీ జన్మదిన పురస్కరించుకొని జాతిపిత స్ఫూర్తితో స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0ను విజయవంతం చేసి,మన ఆర్ జీ -వన్ ఏరియాను ముందు వరుసలో నిలవాలని అన్నారు.మన పరిసరాలను మరియు మన పని స్థలాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే దేశం కూడా పరిశుభ్రంగా మారుతుందని పరిశుభ్రత అనేది మనమందరం మన దినచర్యలో భాగంగా గుర్తుపెట్టుకోవాలని, దానిని ముందుకు సాగాలని అదేవిధంగా మన చుట్టూ ఉన్నవారికి కూడా..ఈ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని పరిసరాలలో చెత్తాచెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,ఏఐటీయూసీ జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, సిఎంఓ ఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఏజీఎం ఐ ఈ డి ఆంజనేయులు,ఫైనాన్స్ మేనేజర్ ఆడిట్ మోహన్ రావు, సీనియర్ పిఓ సారంగపాణి, హనుమంతరావు,శ్రవణ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పవర్ హౌస్ కాలనీ లో స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0 ను ప్రారంభించిన,ఆర్ జీ- వన్ ఏరియా జిఎం డి లలిత్ కుమార్




రామగుండం సెప్టెంబర్ 20,నిజం న్యూస్. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు,అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి, 30 వరకు,అక్టోబర్ రెండు నుండి,31 వరకు,స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా..పవర్ హౌస్ లైబ్రరీ నందు స్వచ్ఛత స్పెషల్ క్యాంపియన్ 4.0 పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ -వన్ ఏరియా జిఎం డి లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై,కార్యక్రమాన్ని ప్రారంభించారు.జి.ఎమ్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు, అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి,30 సెప్టెంబర్ తేదీ వరకు, శుభ్రపరచవలసిన కార్యక్రమాలు వాటి సుందరీ కరణ,చెత్తను గుర్తించడం,సరైన పద్ధతుల్లో రికార్డులను భద్రపరచడం,క్లీనింగ్ చేసి భద్రపరచవలసిన పని స్థలాలను ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం,02. అక్టోబర్,నుండి 31 అక్టోబర్ వరకు, గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయటం, క్లీనింగ్,ముందు మరియు తర్వాత ఫోటోలను తీయడం, వాటి రికార్డ్స్ భద్రపరచాలని వారు సూచించారు.మన పరిసరాలను మరియు మన పని స్థలాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే దేశం కూడా పరిశుభ్రంగా మారుతుందని, పరిశుభ్రత అనేది మనమందరం మన దినచర్యలలో భాగంగా పెట్టుకొని ముందుకు సాగాలని,అదేవిధంగా మన చుట్టూ ఉన్న వారికి కూడా ఈ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని, పరిసరాలలో చెత్త,చెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్, ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరేల్లిపోషం, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సర్వే అధికారి ప్రభాకర్, సీనియర్ పిఓ హనుమంతరావు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేసిన కార్పొరేటర్ కలువల శిరీష,సంజీవ్



రామగుండం సెప్టెంబర్ 20,నిజం న్యూస్. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలో భాగంగా.. ఈరోజు గ్యాస్ సబ్సిడీకి సంబంధించి పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్.27వ డివిజన్లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 27 డివిజన్లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు,డివిజన్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీలో భాగంగా..రూపాయలు 500 గ్యాస్ సబ్సిడీ పత్రాలు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,పౌరసరాపర రా శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,ఇచ్చిన మాటకు కట్టుబడి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరు గ్యారెంటీలు ప్రతి ఒక్కరికి అందజేయాలని, సంకల్పంతో అభయ అస్తంలో భాగంగా ఈరోజు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేయడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో 27 డివిజన్ కార్పొరేటర్ కలువల శిరీష, సంజీవ్,ఆర్ పి మంజుల,మహిళలు పాల్గొన్నారు.

# రక్షకభటులకే రక్షణ కరువైందా!?.

- ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీసు అధికారులకు సంకెళ్లు.
- పోలీస్ స్టేషన్లో ప్రజల కోసం పెట్టిన సీసీ కెమెరాలు మేము నిర్దోషులమని నిరూపించుకోవడానికి పోలీస్ అధికారులకు పనికొస్తున్నాయా?.
- ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరును కొన్ని సంఘాల నాయకులు, కొన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీస్ స్టేషన్లలో పైరవీల కొరకా?.
- నిక్కచ్చిగా ఉద్యోగం చేయాలనుకునే పోలీస్ ఆఫీసర్లకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అడ్డంకి గా తయారైందా?.
- పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ గా నమోదయి గోడల మీద ఫోటోతో సహా దర్శనమిస్తున్న వ్యక్తులు కూడా పోలీస్ అధికారుల ముందు కుర్చీల్లో కూర్చోవడమేనా? ఫ్రెండ్లీ పోలీసింగ్.




మహబూ బాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20,( నిజ%శీ% న్యూస్) పోలీస్ వ్యవస్థ లేనిదే ఒక్క క్షణం కూడా నడవలేని ఈ సమాజం, ప్రజల కొరకు తన సర్వస్వం వదులుకొని సేవ చేస్తున్న పోలీసు వ్యవస్థ ఈ మధ్యకాలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో కొంత సతమతమవుతుందని కొందరు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. దీనికి ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు. నిన్న జరిగిన ఒక విషయంలో కురివి పోలీస్ స్టేషన్లో ఒక మాజీ సర్పంచ్ ప్రభుత్వ నిధుల గోల్మాల్ విషయంలో విచారణ జరిగి అది నిరూపితం అయినందున అతనిపై కేసు నమోదు అయింది. ఈనెల 17వ తేదీన అరెస్టు చేయమని ఆదేశాలు ఉన్నందున గణేష్ నిమజ్జనం సందర్భంగా పూర్తిస్థాయిలో బందోబస్తుకు వెళ్లిన పోలీసులు 19వ తారీఖున అతనిని కొరివి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అయితే సదరు అరెస్టు కాబడిన వ్యక్తి పోలీస్ స్టేషన్ నుండి పరారు కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఒక గిరిజన సంఘం వారి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయడం జరిగింది. అరెస్టు కాబడిన ఆ వ్యక్తి ఏమైనా డో తెలుపాలని ఆ సంఘ నాయకులు పోలీసులతో వాదనకు దిగారు. పోలీస్ స్టేషన్ నుంచి పరారైన ఆ వ్యక్తి కి ఒక గిరిజన సంఘ%శీ% నాయకుడే షెల్టర్ ఇచ్చినట్టు తెలిసింది. పోలీస్ స్టేషన్ నుంచి పరారైన నిందితునికి షెల్టర్ ఇచ్చిన వ్యక్తి కూడా నేరస్తుడే అవుతాడు. పక్క సమాచారంతో ఒక గిరిజన సంఘం రాష్ట్ర నాయకునీ బండి పై తిరుగుతున్నాడని తెలిసి అతని ఇంటికి పెళ్లి ఫలానా వ్యక్తి ఉన్నాడా అని ఆ రాష్ట్ర గిరిజన సంఘ నాయకుని ఎస్సై అడగగా ఆ నాయకుడు నానా యాగి చేసినట్లు తెలిసింది. అతను పోలీస్ స్టేషన్ నుండి పరారు కావడం వల్ల స్టేషన్ ఎస్ఐ తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఫ్రెండ్లీ పోలీసింగ్. ఇది ఇలా ఉంటే గతంలో ఒక రాజకీయ నాయకుడైన, ఓ సంఘ నాయకుడైన ఒక పోలీస్ అధికారికి ఫోన్ చేయాలంటే సార్ అని సంబోధిస్తూ ఫోన్ చేసేది. కానీ ఇప్పుడు ఒక గిరిజన సంఘ నాయకుడు ఒక సబ్ ఇన్స్పెక్టర్ కు ఫోన్ చేస్తూ ఎక్కడున్నావు అని ఏక వచనం తో సంబోధించే పరిస్థితులు ఏర్పడ్డాయి ఈ ఫ్రెండ్లీ పోలీసింగ్ వల్ల. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఎన్ని మలుపులు తిరుగుతుందో కాలమే నిర్ణయించాలి.

# పట్టుబడిన శనిగాకుంట చెరువు మత్తడి ని ధ్వంసం చేసిన నిందితుల అరెస్ట్



రామగుండం సెప్టెంబర్ 20,నిజం న్యూస్. నిందితుల పైసి ఆర్ నెంబర్ 170/2024 యు ఎస్ ఈ సి 326(ఇఫ్) బి ఎన్ ఎస్,సెక్షన్ 3 పీడిపిపి యాక్ట్,సెక్షన్ 3 ఆఫ్ఠ ఎక్స్ ప్లొ స్, సబ్టిన్స్,ఆక్ట్-1908 ప్రకారం ఆఫ్ పి ఎస్ చెన్నూరు లో కేసు నమోదు చేయడం జరిగింది.
నిదితుల వివరాలు:
%ూా%-1) పెండ్యాల లక్ష్మినారాయణ ఏ లక్ష్మణ్, ఫాదర్ నేమ్ బాపు,వ:40,స,కులం: మాల,వృతి:కూలి, నివాసం:బేతాళవాడ, చెన్నూర్.
%ూా%-2) భీం మంధుకర్ ఏ మధు,ఫాదర్ నేమ్ చంద్రయ్య,వ:35 స, కులం:మాల,వృతి: డ్రైవరు,నివాసం: మారెమ్మవాడ,చెన్నూర్.
ఏ-3) రసమల్ల శ్రీనివాస్, ఫాదర్ నేమ్ మల్లయ్య,వ: 43 స,కులం:మాల,వృతి: కూలి, నివాసం: మారెమ్మవాడ,చెన్నూర్
ఏ-4) గోగుల దానయ్య,ఫాదర్ నేమ్ సోమయ్య ,వ:55 స, కులం: ఒడ్డెర వృతి: కులవృత్తి,నివాసం:ఏ సి సి ఏరియా,మంచిర్యాల.
స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు
1) ట్రాక్టర్( బి ఎన్ ఓ: ఏపీ27ఎన్ 9535)
2) కొంప్రెషర్ డ్రిల్లర్ మిషన్
3) జిలిటెన్ స్టిక్స్-4
4) జె వైరే( ఐరన్)-50ఎం టి ఎస్.
5) బ్లాస్టింగ్ వైర్( వైట్ కలర్)- 30 మీటర్స్.
6) సెల్ ఫోన్స్-2
7) హీరో పేషన్ ప్లస్,బైక్ (బైక్ నెంబర్:-ఏపీ1 క్యూ 5030)
వివరాల్లోకి వెళితే

శనిగకుంట చెరువు అలుగు ను16.09.2024 నాడు గుర్తు తెలియని వ్యక్తులు పేలుడు పదార్థాలతో ధ్వంసం చేశారని చెన్నూర్,ఏఈ ఇరిగేషన్,చెన్నూర్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.విచారణలో భాగంగా సాక్షాధారాలు సేకరించి,ఈ రోజు 20-09-2024 ఉదయం అందజ 06 గంటల సమయంలో అనుమానితుడు అయినా పెండ్యాల లక్ష్మినారాయణ ఇంటివద్ద కు వెళ్ళగా అక్కడ పెండ్యాల లక్ష్మినారాయణ ఏ లక్ష్మణ్,భీం మంధుకర్ ఏ మధు,రసమల్ల శ్రీనివాస్ లు ఉండగా వారిని విచారించగ అట్టి విచారణలో పై ముగ్గురు వ్యక్తులు ఇట్టి నేరాన్ని గోగుల దానయ్య తో కలిసి చేశామని ఒప్పుకోవడం జరిగింది.తదుపరి గోగుల దానయ్య గురించి అడుగగా అతడు కిస్టంపేట శివారు వద్ద ఉన్నడని తెల్పడంతో వెంటనే అక్కడికి వెళ్ళగా గోగుల దానయ్య మరియు అతను కంప్రెస్సర్ డ్రిల్ మిషన్ ఉన్న ట్రాక్టర్ తో కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకొని విచారించగ జరిగిన మొత్తం విషయం చెప్పడం జరిగింది,మరియు అతనివద్ద ఉన్న కంప్రెస్సర్ డ్రిల్ మిషన్ ఉన్న ట్రాక్టర్,జిలిటెన్ స్టిక్స్-4,జే వైరే( ఐరన్)-50 మీటర్స్,పంచుల సమక్షంలో స్వాదిన పర్చుకొనడం జరిగింది. ప్రధాన నిందితుడు పెండ్యాల లక్ష్మినారాయణ ఏ లక్ష్మణ్ యొక్క బార్య పెండ్యాల స్వర్ణలత 11 వర్డ్ కౌన్సిలర్ గా ఉన్నారు.ఇతని వాడలో శేనిగాకుంట చెరువు క్రింద వైపు కొన్ని ఇల్లు లు ఉన్నాయి.వర్షాకాలం లో చెరువు నిండి,ఇడ్లు ముంపునకుగురి అవుతున్నాయిా, మహంకాళివాడ నుండి ఎన్ హెచ్-63 హైవే కు ఎటువంటి కల్వర్టులు లేకుండా సిసి రోడ్డు నిర్మిచడంతో చెరువు లోనికి వచ్చే నీరు వేరే వైపు వెళ్లడానికి వీలులేకుండా పోయింది మరియు ఇట్టి చెరువుకు అనుకోని ఉన్న ఎస్ వై నెంబర్స్.355/1(2 ఎకర్స్) 356(1.20 ఎకర్స్), 357(0.30 గుంటాస్)358 (0.32 గుంటాస్),359/అ(0.36 గుంటాస్),360/ఆ/2(1.05 గుంట) 360/5(1.05 ఎకర్స్) 360/2/2(1.05 ఎకర్స్) 360/1అ/2(0.11 గుంటాస్),360/1/2(0.11 ఉంటాస్),360/2/2(1.05 ఎకర్స్) 360/4(1.05 ఎకర్స్) 360/ఆ/1(1.05 ఎకర్స్) మొత్తం15.20 ఎకరాలను ను,మంచాల రాజబాపు,నడిపెల్లి లక్ష్మణ్ రావు,లక్కం రాజబాపు,రాం లాల్ గిల్డ,బత్తుల సమ్మయ్య,పెద్దింటి శ్రీనివాస్,పోగుల శేఖర్, ఎన్నం బానయ్య,ఇప్ప సంపత్,ఉమేష్ గిల్డా అను వారు గ్రూప్ గా ఏర్పడి చెరుకు బుచ్చిరెడ్డి నివాసం గోదావరిఖని వద్ద కొనుగులు చేసినారూ . మళ్ళీ వీరు ఈ భూమి ని గొడిశెల బాపు రెడ్డి,ఫాదర్ నేమ్ రాజిరెడ్డి, నివాసం చెన్నూర్ అను అతనికి అమ్మడం కోసం అగ్రిమెంట్ చేసుకున్నారు.కానీ అందులో 4.20ఎకరాలు మాత్రమే రిజిస్ట్రేషన్ అయినది మిగిలిన 11 ఎకరాల భూమి శేనిగకుంట చెరువు యొక్క,ఎఫ్ టి ఎల్ నందు ఉండగా రిజిస్ట్రేషన్ కాలేదు.చెరువు వర్షాకాలం లో నిండి అతడి భూమిలోకి నీరు వస్తుందని చెరువు వైపు మట్టి పోపియ్యడం జరిగింది. అప్పటి నుండి ఇండ్ల ముంపు సమస్య పెరిగింది.తన స్నేహితులైన భీం మంధుకర్ ఏ మధు మరియు రసమల్ల శ్రీనివాస్,తండ్రి పేరు మల్లయ్య,లతో కలిసి చెరువు యొక్క మత్తడి ఎత్తును తగ్గించడానికి మత్తడిని డ్రిల్ మిషన్ తో పగలగొట్టిదామని ప్లాన్ వేసి దానికోసం మంచిర్యాల ఎసిసి ప్రాంతానికి చెందిన గోగుల దానయ్య,తండ్రి పేరు సోమయ్య, అను అతడిని సంప్రదించగ అతడు పగలగొడుతనని చెప్పగా 30000/- రూపాయలకు మాట్లాడుకోవడం జరిగింది.తేదీ 13-09-2024 రోజున రాత్రి సమయం లో గోగుల దానయ్య తనవద్ద ఉన్న కంప్రెస్సర్ డ్రిల్లర్ మిషన్ తో ఉన్న ట్రాక్టర్ ( బి ఎన్ నెంబర్ ఏపీ27 ఎన్9535) ను తీసుకొని చెన్నూర్ కి వచ్చి శేనిగాకుంట చెరువు యొక్క మత్తడి గోడను ఎత్తు తగ్గియడానికి పగలగొట్టే ప్రయత్నం చేయగా అది సాద్యపడక పోవడంతో గోగుల దానయ్య నల్గొండ లోని తనకి తెలిసిన వారి వద్ద నుండి బండ పగలగొట్టడానికి ఉపయోగించే ప్రేలుడు పదార్థం ఐనా జిలిటెన్ స్టిక్స్ తో పగల గొట్టవచ్చు అని చెప్పగా దానికి కాస్త డబ్బులు కావాలని గోగుల దానయ్య అడుగగా దానికి భీం మంధుకర్ తన ఫోన్ పే,నెంబర్ 988588144 నుండి దానయ్య కొడుకు గోగుల శ్రవణ్ కుమార్ ఫోన్ పే నెంబర్ 9381835266 కి,15-09-2024 రూపాయలు 5000. తరువాత మరుసటి రోజు 16-09-2024, గోగుల దానయ్య,ఫోన్ పే నెంబర్ 9010000941కి, రూపాయలు 5000. రూపాయలు, 7000/- చొప్పున మొత్తం 17,000,రూపాయలు పంపియ్యడం జరిగింది.తేదీ 16-09-2024 రోజున రాత్రి సమయం లో పెండ్యాల లక్ష్మినారాయణ ఏ లక్ష్మణ్,మరియు రసమల్ల శ్రీనివాస్ లు ఇద్దరు పెండ్యాల లక్ష్మినారాయణ యొక్క బండి ఐనా,హీరో ఫ్యాషన్ ప్లస్ బైక్ (బి ఎన్ నెంబర్:- ఏపీ1 క్యూ 5030) మీద, భీం మంధుకర్ ఏ మధు ,మరియు గోగుల దానయ్య ట్రాక్టర్ మీద అందరూ కలిసి మరలా శేనిగాకుంట చెరువు యొక్క మత్తడి గోడను జిలిటెన్ స్టిక్స్ తో పగలగోడదమని కంప్రెస్సర్ డ్రిల్లర్,ట్రాక్టర్ తో మత్తడి గోడ కు రంధ్రాలు చేసి వాటిలో ప్రేలుడు పదార్థం ఐనా జిలిటెన్ స్టిక్సను పెట్టి వాటికి బ్లాస్టింగ్ వైరే లు అమర్చి పేల్చి ధ్వంస%శీ% చేసినారు.ఈ కేసులో ఇంకా డాక్యుమెంట్స్,కాల్ డేటా,బ్యాంకు అకౌంట్స్ , ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ బఫర్ జోన్ డేటా,ఇంకా ఎఫ్ టి ఎల్, అండ్ బఫర్ జోన్ లో గల వారి ప్రమేయం పైన విచారణ జరుగుతుంది.ఈ కేసు ను ఛేదిచటంలో కృషి చేసిన ఏ.వెంకటేశ్వర్ ఎసిపి జైపూర్,చెన్నూరు ఇన్స్పెక్టర్ కే రవీందర్ మరియు శ్వేతా ఎస్ ఐ,ఎస్ టీక్కయ్య పీ సీ 1948,డీ భూమన్న పి సి 3288,అబ్దుల్ ఖదీర్ హెచ్ జి 129 లను డీసీపీ అభినందించారు.



# విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు...

### - జిల్లాలో విద్యా, వైద్యం, పరిశుభ్రత, పరిరక్షణ పై ప్రత్యేక చర్యలు.
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20,( నిజం న్యూస్)మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధితప్రిన్సిపల్స్,వార్డెన్లను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలుప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యాల్మోకితీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలునిర్వహించాలన్నారు.గ్రామాలుమున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీవిభి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు

## - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి
## - జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 20 నిజం న్యూస్ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి హస్పటల్స్ చారిట్రబుల్ ట్రస్టు, ప్రథం ఏడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అనంతరం డాక్టర్ లయన్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోని, ప్రపంచాన్ని చూడాలనుకుంటే కంటితోనే సాధ్యమని, నయనం ప్రధానం అని పెద్దలు అందుకే చెప్పారు. మనము ఈ లోకానికి పరిచయం అయ్యేది కంటితోనే, కావున కంటిని జాగ్రత్తగా చూసుకోవాలి. మానవ శరీరానికి ఏ ఒక్క భాగం పనిచేసిన చెయ్యకపోయినా కంటి చూపువుంటే లోకాన్ని జయించవచ్చు. ఈ ప్రపంచం ఎలా ఉందో ప్రకృతిని ఆస్వాదించేది కంటి చూపు వలనే, కావున ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించి, పరీక్షకు తగ్గ మందులు వాడి, ఆరోగ్యంగా కలకాలం కంటిని పదిలంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సీజనల్ వ్యాధులతోని జ్వరాలు బారిన పడి ఎంతో మంది బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్య శిబిరం పెట్టి బీపీ, షుగర్ కి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డి నాయక్, మేనేజర్ దారవత్ బాలు నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మోహన్ నాయక్, అంగోత్ అఖిల్ - ఆప్తమాలాజిస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ ఇంచార్జి శ్రీహరి సింగ్, సరిత శ్రీహరి సింగ్, డాక్టర్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, జన వికాస సంస్థ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర,ఏఎన్ఎంలు ఎస్.కె హుస్సేన్ బీ, మోహినమ్మ, ఆశ కార్యకర్తలు జ్యోతి,రమాదేవి, నీల,అంగన్వాడీ టీచర్స్ విజయ,నవనిత, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండల, ఆస్పటల్ తదితర ప్రధాన సమస్యలపై రాష్ట్ర అధికారులను కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చినట్లు వెల్లడి



గార్ల, సెప్టెంబర్ 20, నిజం న్యూస్:- ఇల్లందు నియోజకవర్గ, అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీనవర్గాలఆశాజ్యోతి, మంచి వ్యక్తిత్వం గల మనిషి, ఇల్లందు శాసనసభ్యులు, కోరం కనకయ్య, సెప్టెంబర్ 20న, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అయిన క్రిస్టియానో జెడ్ చొంగు, ప్రభుత్వ కార్యదర్శి, ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వ, సంబంధిత అధికారులను కలిసి గార్ల సిహెచ్ సి, ఆస్పత్రి డాక్టర్స్, వైద్య సిబ్బందిని వెంటనే నియమించి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ, సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మరియు ఇంధన శాఖ, తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, ఐఏఎస్, డి రోనాల్డ్ రోజ్, గార్ల మండల పరిధిలోని, సత్యనారాయణపురం లో గల సబ్ స్టేషన్, సేవలను పునరుద్ధించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు, ఎమ్మెల్యే కోరం కనకయ్య విలేకరులకు చరవాణితో మాట్లాడుతూ, ప్రధాన సమస్యలపై సంబంధిత అధికారులను, కలవడం వినతి పత్రాలు ఇవ్వడం విషయాలు తెలిపిన పిదప వెంటనే స్పందించి, కృషి చేస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చినట్లు కోరం కనకయ్య, గార్ల మండల కాంగ్రెస్ అధినేత, ఎమ్మెల్యే అనుచరుడు, వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు. వీరితోపాటు గార్ల మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సమస్యలపై కృషి చేస్తున్నందున మండలంలోని పుర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు వివిధ వర్గాలకు చెందిన వారు అభినందనలు తెలిపారు.

## మూడు గ్రామపంచాయతీ సంబంధించిన హైకోర్టులో కేసు కొట్టివేత



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,20: కురవి మండలంలోని మోదుగులగూడెం సంబంధించిన మూడు గ్రామ పంచాయతీల తీర్మానం గురించి గత రెండు రోజుల క్రితం హైకోర్టులో కేసు కొట్టి వేయడం జరిగింది.ఈ సందర్భంగా మూడు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ తీర్మానం చేయడమైనదని హైకోర్ట న్యాయమూర్తి వై.రామారావు తెలిపారు.దానికి సంబంధించిన వివరాలను స్థానిక కురవి ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ నాయకులు శ్యామల శ్రీనివాస్,కురవి ఆలయ ధర్మకర్త గడీల బిక్షపతి,బేగావత్ రవి, మోద్గులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రాములు,మోదుగుల గూడెం గ్రామ సహాయ కార్యదర్శి మాద మల్లయ్య,యూత్ నాయకులు మాద శ్రీకాంత్,అడానియా సుమన్,కటారియా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నిధులను దుర్వినియోగం

## - వెంటనే కార్యదర్శి పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి.
## - డిపిఓ కి సంబంధిత అవినీతిపై విచారణ జరపాలి.
## - మెమొరండాన్ని అందించిన చింతలపల్లి కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు జర్రిపోతుల మహేష్.



సీరోల్,నిజంచెపుతాం,సెప్టెంబర్, 20: మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీ గత ప్రభుత్వ కాలంలో కార్యదర్శి ఇష్టానుసారంగా ప్రవర్తించి నిధులను దుర్వినియోగం పాల్పడ్డట్టు చింతలపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు,జెరిపోతుల మహేష్ ఆరోపించారు.శుక్రవారం డిపిఓ కి సంబంధిత అవినీతిపై విచారణ జరపాలని మెమొరండాన్ని సమర్పించడం జరిగింది. దానికి డిపిఓ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించడం జరిగింది.అవినీతి సొమ్మును పంచాయితీకి జమ చేయాలని వెంటనే చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు.అధికారిపై న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని,వెంటనే సస్పెండ్ చేస్తూ,సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు.

## పంట నమోదు పరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



కురవి,నిజంచెవుతాం, సెప్టెంబర్, 20: శుక్రవారం పంట నమోదు పరిశీలనలో భాగంగా మహబూబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల కురవి మండలంలోని నల్లల్ల గ్రామంలోని పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వ్యవసాయ విస్తరణఅధికారులు విధిగారైతు సాగు చేసే పంటలను ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు వరి నాట్లు వేసి ఒక నెల దాటిన వారంతా రెండో దాఫా యూరియాను,పొటాష్ 25 కేజీలు ఎకరానికి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సింహారావు,ఏఈఓ రాజేశ్వరి,వీఆర్ఏ గౌస్ పాషా ఉన్నారు.

## మరిపెడ హైస్కూల్ లో పోషన్ మహాన్ అవగాహన



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 20 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ పోషణ మాసంలో భాగంగా పాఠశాలలోని కౌమార బాలికలకు మరిపెడ మండల సూపర్వైజర్ రాజ్యలక్ష్మి పౌష్టికాహారం మీద అవగాహన కర్పించారు. .పోషకాహారం, శుద్ధమైన తాగు నీరు మరియు పరిశుభ్రత గురించి చెప్పారు . తరువాత జన చైతన్యం ద్వారా సోదరీ సోదరులంతా సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడానికి తమ వంతు కృషి చేస్తామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, నెహ్రూ, ప్రకాష్, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబూరావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు పుష్ప, శ్రీ లత, సునిత, పద్మ పాల్గొన్నారు.

# పాత సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో మొరం పోయించి సీసీ నీ నిర్మించాలి

చెన్న రావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 20(నిజం న్యూస్ )చౌక డిపోలను సొసైటీ కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలి.లిఎల్లయా గూడెం గ్రామంలో గోదాములు నిర్మించాలి.కొత్త రైతులకు రుణాలు మంజూరు చేయాలి.లితన సొంత చెక్కును పెట్టి సొసైటీని నిలబెట్టిన వ్యక్తి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి.67 మహాసభలో జరిగిన తీర్మానాలు.చెన్నారావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘంలో శుక్రవారం నాడు జరిగిన 67వ మహాసభకు అధ్యక్షత వహించిన ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పాలకవర్గ సభ్యులు మరియు సహకార సంఘం జిల్లా అధికారులు రైతులందరూ సభను అలంకరించగానే కొందరు రైతులు సభ జరగకుండా ఆటంక పరుస్తూ డిసిఓ వచ్చేవరకు సభను జరపద్దంటూ వాదనకు దిగగా రైతులందరూ ముక్తకంఠంతో సమావేశం జరపకుండా మాట్లాడడానికి మీరు ఎవరు మీ సమస్యలు ఉంటే సమావేశంలో చెప్పుకోండి అంటూ రైతులందరూ వాదనకు దిగగా అబ్జెక్షన్ చెప్పిన రైతులు కూర్చున్నారు. సమావేశానీ ప్రారంభించిన సీఈవో చిట్టెరవి 67 వార్షిక మహాసభ నివేదికను చదివి వినిపించాడు. అనంతరం ఎల్లయ్య గూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో గోదాం నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి మహాసభలో తీర్మానం చేసినప్పటికీ ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ప్రస్తుత పాలకవర్గమైన పట్టించుకోని తమకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. దానికి స్పందించిన చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఆదివారం నాడు లేదా సోమవారం నాడు వచ్చి తమ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉంటే దాన్ని పరిశీలించి గోదాం నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అక్కల్ చెడ గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ సహకార సంఘంలో గత పది సంవత్సరాల క్రితం సభ్యత్వం తీసుకున్న రైతులకు రుణాలు మంజూరు చేయాలని కోరగా దానికి స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ గత పాలకవర్గాలు 16 సంవత్సరాల గా వాటాదానం వాడుకున్నారన్నారు. కానీ ప్రస్తుతం సహకార సంఘంలో వాటాదనం సభ్యులందరూ నాలుకోట్ల రూపాయలు కు ప్రతిపాదనలు చేస్తే కొత్తవారికి ఇచ్చేందుకు మా పాలకవర్గం సిద్ధంగా ఉందన్నారు. చెన్నారావుపేట విద్యావేత్త ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ చౌక డిపోలను సొసైటీకి అనుబంధంగా కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంత పెద్ద సహకార సంఘంలో 9 మంది ఉద్యోగులు ఉండటం ఏమిటి పౌల్ట్రీ ఫార్మ్ ,ఎరువుల షాపులు వివిధ రకాల వ్యాపారాలు నిమిత్తం దాదాపు 50 మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వవచ్చని ఆయన అభిప్రాయపడ్డాడు. జల్లి గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో గోదాము నిర్మించాలని దానికి సంబంధించినటువంటి భూమి వివరాలను తెలపాలని కోరగా జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి ప్రభుత్వ భూమి పని చేయకు ఉంటే తన సొంత భూమి విరాళంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొందరు గ్రామస్తులు రైతులు అతను భూమి ఇస్తే ఎంత ఇస్తాడో దానిని వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని సహకార సంఘం చైర్మన్ ను పాలకవర్గాన్ని కోరగా దానికి స్పందించిన చైర్మన్ రేపు ఉదయమే వెళ్లి రిజిస్ట్రేషన్ చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత పాలకవర్గంలో వైస్ చైర్మన్ గా చేసిన తొగరు చెన్నారెడ్డి ఎకరం ఉన్న రైతుకు లక్ష రూపాయలు 10 గుంటలు ఉన్న రైతుకు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రతిపాదన చేయగా ప్రభుత్వం 13 కోట్ల రూపాయలు మాఫీ పంపించగా ఇంకా 22 కోట్ల రూపాయలు పంపించాల్సి ఉంది. ఆ రుణమాఫీ అందే వరకు ఉన్న డబ్బుల్లోనే రైతులకు సదరడం జరుగుతుందన్నారు చైర్మన్. దానికి స్పందించిన మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి సభలోనే గత పాలకవర్గాలు చేసిన పాపాలన్నీ పట్టించుకోకుండా తన సొంత చెక్కులు పెట్టి సహకార సంఘాన్ని నిలబెట్టిన వ్యక్తి మన చైర్మన్ అని రైతులకు తెలుపగా రైతులు చప్పట్లతో చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ చింత క్రింది వంశీకృష్ణ డైరెక్టర్లు జంగిలి బాబు, కంచ కోమల, మజ్జిగ రాంబాబు ,మంచాల సరిత, ఎండి బషీర్ , భానోత్ పూల్ శంకర్ ,ఎడ్ల మంజుల, గూళ్ళ



కవిత, ఇస్లావత్ గోపి, సీఈవో చిట్టె రవి, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, శ్రీనివాస్ ,రాఘవులు, కట్టారెడ్డి ,సలీం, ప్రవీణ్ కుమార్, రాజ్ కుమార్ ,ప్రదీప్, మాజీ ఉద్యోగులు కారుపోతుల వీరభద్రయ్య%ఇం%, తాళ్లపల్లి నర్సయ్య ,ఆకుల పెల్లి మల్లేశం, రైతులు పత్తి అనంతరెడ్డి, సాదు మధుసూదన్ రెడ్డి ,బోడ వెంకన్న, హనుమంతరా%ట%వు, నన్నే బోయిన రమేష్, సంగెం రమేష్ ,ధోని మణెమ్మ ,కోరే రమేష్, జన్ను నరసయ్య, అనుముల శ్రీధర్ రెడ్డి, మట్ట బిక్షపతి, జక్కుల సమ్మయ్య, కారాట్టి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్,, ఐడి, కార్డ్స్ అందించిన ఉపాధ్యాయుడు ఎండి యాకూబ్








గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం) గూడూరు మండలం రాజన్ పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఎం డి యాకుబ్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు టై, బెల్ట్ మరియు ఐ డి కార్డు ఇవ్వడం జరిగినది . అలాగే పాఠశాల ఉపాధ్యాయుల అందరి సహకారంతో గోడలకు విద్యార్థులకు ఉపయోగకరమైన తైలచిత్రాలు వేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంలాల్ మరియు ఉపాధ్యాయులు చైతన్య, వసుంధర, రాంబాబు, యాకుబ్, విజయ, నర్సయ్య పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 20వల్లభ నగర్ 33 వార్డులో వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సుమిత్రమ్మ సర్పంచ్ దేవేందర్ నాయుడు మహిళా హు మాజీ అధ్యక్షులు కల్పన మహిళా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కవిత జ్ఞానేశ్వర్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సభ్యత్వ నమోదు తీసుకోవడం వలన ఎన్నో లాభాలు ఉంటాయి 8800 002024 మిస్డ్ కాల్ ఇవ్వండి మెసేజ్ వస్తది మెసేజ్ లో లింక్ ఓపెన్ చేసి మీ బయోడేటా పెట్టండి కేవలం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సభ్యత్వ నమోదు చేయండి చేసిన వారు కి కేంద్రం నుండి నేరుగా పథకాలు మరియు ఇన్సూరెన్స్ లాంటివి కేంద్రంలో పడిన సంక్షేమ పథకాలుఆన్లైన్లో వస్తుంటాయి దానిలో మీరు చూసుకొని అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత నేరుగా ఇంటికి దగ్గరికి వారికి పథకాలు చేరవేయాలని ఈ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది దేశవ్యాప్తంగా 18 కులాల వరకు కులవృత్తుల వారికి పీఎం విశ్వకర్మ దాదాపు వనపర్తి లో 4 వేలకుటుంబాలు నమోదు చేసుకోవడం జరిగింది ప్రస్తుతం కులాలవారీగా శిక్షణ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి నేరుగా వారి అకౌంటుకు లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు కేంద్రం నుండి వచ్చే పథకాలు లింకు ద్వారా చూసుకొని పెట్టుకోగలరని మనవి

## మేడిగడ్డ తాండలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



### - నీటి నిల్వ ఉండకుండా చూడాలని అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి వెంకటయ్య.

కల్వకుర్తి అమనగల్ సెప్టెంబర్ 20 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):అమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామ పంచాయతీ లో గ్రామ కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడేలో భాగంగా వర్షాకాలం నేపథ్యంలో దోమల ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి చుట్టూ టైర్లు కూలర్లలో నీటి తొట్టిలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాథోడ్,శ్రీను నాయక్,లాలు నాయక్,దేవు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలో బంగారు వెండి పథకాలు సాధించిన నివేదిత పాఠశాల విద్యార్థులు

### - అభినందించిన ప్రిన్సిపాల్ ఏవో వైస్ ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్లు



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 20 (నిజం న్యూస్ ) మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో చంద్ర ఫంక్షన్ హాల్ యందు సెప్టెంబర్ 15న నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తకోట నివేదిత స్కూల్ కు చెందిన విద్యార్థిని పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ మా విద్యార్థులు గాడ్స్ అండ్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే దు ఇండియా శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. కరాటే చంపించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు లాస్య , వల్లభ బంగారు పతకం , హఫీజ్ , ఆదిత్య వెండి పతకం సాధించడంతో గురువారం పాఠశాల ఆవరణలో విజేతలకు పథకాలు బహుకరించి వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రతి ఒక్కనుబర్చేల శిక్షణ ఇచ్చిన మాస్టర్స్ జఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ ప్రత్యేక తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రయ్య , ఏవో బాలకృష్ణ , వైస్ ప్రిన్సిపాల్ వీణ , కోఆర్డినేటర్ స్వప్న ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 20 (నిజం న్యూస్): ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ విశ్వేశ్వర్ కమీషనర్ సూర్యకుమార్ అన్నారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో చేయనుల వ్యాధులపై కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. నిల్వ నీటిని ఎప్పటికప్పుడు..నిల్వ లేకుండా చేయాలని..లేనిపక్షంలో శుభ్రమైన నీటిని నుండి దోమలు తయారై ప్రమాదకరమైన డెంగ్యూ మలేరియా విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిదంగా తడి చెత్త..పొడి చెత్తను వేరు చేసి చెత్త బుట్టల ద్వారా మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్లకు అందించాలన్నారు. అలాగే చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్ , 15 వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, చాంద్ పాషా, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, శ్రీధర్,వార్డు ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆర్పిలు, ఆశా వర్కర్లు, వాటర్ వర్క్స్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



ఊర్కొండ న్యూస్ 20 నిజం చెబుదాం నాగర్ కర్నూలు జిల్లా.ఉరుకొండ మండలం , ఈరోజు గుడిగానిపల్లి, మాధారం గ్రామాలను సందర్శించి, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమ నిర్వహణను సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవడం జరిగింది. పంచాయతీ రికార్డులను పరిశీలించడం జరిగింది. తదుపరి నర్సరీని సందర్శించి నర్సరీలో పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించుటకు గుడిగానిపల్లి పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. గ్రామంలో గల అన్ని మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించుటకు సూచనలు చేయడం జరిగింది. ఈజీయస్ 7 రిజిస్టర్లు అప్డేట్ చేసినందుకు అభినందించడం జరిగింది. పాడైపోయిన వీధి లైట్ల స్థానంలో క్రొత్తవి అమర్చుటకు సూచించడం జరిగింది. ఇంటి టాక్స్ లను కూడా 100% వసూలు చేయుటకు సూచించడం జరిగింది. ఈ సందర్భనలో శ్రీ లక్ష్మణ్ నాయక్ ఎంపీఓ, శ్రీ రాంచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొనడం జరిగింది. ఎంపీడీఓ ఊర్కొండ.

## పౌష్టిక పోషణ ఆహారానికిలి సంబందించిన అవగాహన సదస్సు



వెల్గటూర్ సెప్టెంబర్ 20(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలో జరిగిన పోషణ అభియాన్ పౌష్టిక ఆహారం భాగంగా ఫ్రీ స్కూల్,హెల్త్, ఆరోగ్యనికి సంబందించిన అవగాహన సదస్సులో జగిత్యాల జిల్లా డి డబ్ల్యూ ఓ అధికారి నరేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు సమయపాలనా పాటిస్తూ గర్భిణీలు, బాలింతలు,పిల్లలకు తీసుకోవాసల్సిన పౌష్టిక ఆహారంలో అంగన్వాడీలో పంపిణి చేస్తున్న బాల అమృతం, కురుకురే, కోడి గుడ్లు ,పాలు బాలింతలకు, పిల్లలకు వినియోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.అంగవాడిలు పౌష్టిక ఆహారానికి విటమిన్లకు సంబందించిన కూరగాయలు, పండ్లు, ఊడికించిన గింజలు, నానబెట్టిన, మొలకెత్తిన గింజలు తినాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సిడిపిఓ వాణి శ్రీ వెల్గటూర్ మండల అభివృద్ధి అధికారి విజయ లక్ష్మీ, ఎండపెల్లి తహసీల్దార్ రామకాంత్, ఎ ఆర్ఐ రాజేశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్లు అండాలు, కూసుమ, విజయలక్ష్మి, శైలజ, రమాదేవి, నీలిమ, వైద్యఅధికారి విజయ్ కుమార్ పశువైద్యాధికారి శ్రీ ప్రియా హెల్త్ సూపర్వైజర్ చెంద్రనీల, ఎఎన్ఎం జయప్రద అంగన్వాడీలు, హెల్పర్స్, ఆశలు, తల్లులు, గర్భినులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### - పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం, శేషగిరి నగర్ లోని జామే మజీద్ కమిటీ సభ్యులు,మత పెద్దల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జుమా నమాజ్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం సురక్ష బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా, అంబేద్కర్ సెంటర్ జామే మసీద్ వరకు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని ఆయన చూపిన ప్రవచనాలు ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ ,సహనం, శాంతితో కలిగి జీవించాలన్నారు. ఆయన చూపిన మార్గాలను, ప్రవచనాలను మరవకూడదని పెద్దలు ఈ రోజున మిలాద్ ఉన్ నబీ వేడుకల ద్వారా సందేశము కలిగించడానికే ఈ శాంతి ర్యాలీ అన్నారు.ఈ కార్యక్రమంలో.. మోయినుద్దీన్, ఇస్మాయిల్ ,జావిద్, ముస్తఫా, సిరాజ్, నూరుద్దీన్, ఖాసిం, ఫజల్, హుస్సేన్, అసిఫ్ ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం



భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రధాన రహదారి వెంట గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలనుండి గ్రీన్ భద్రాద్రి సంస్థ పట్టణ ప్రముఖులు, దాతల సహకారంతో భద్రాచలం పట్టణంలోని అన్ని కాలనీలలో, రహదారుల వెంట వేలాది మొక్కలు నాటి, సంరక్షించి పెద్ద వృక్షాలుగా మార్చామని, భద్రాచలం పట్టణాన్ని పచ్చని భద్రాద్రి గా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఎ. ఉమాశంకర్ నాయుడు, కార్యదర్శి పామరాజు తిరుమలరావు, జాయింట్ సెక్రటరీ పూసం రవికుమారి, మాజీ అధ్యక్షులు బోనాల సూర్యనారాయణ, బెల్లంకొండ రాంబాబు, మహిళా కార్యదర్శి తుమ్మల రాణి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడటమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి

### - సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి
### - సిఐటియు ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ




భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మోడీ తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి అని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ నర్సారెడ్డి పిలుపునిచ్చారుశుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయము నందు న్.నాగరాజు అధ్యక్షతన జరిగిన కా ,సీతారాం ఏచూరిసంతాప సభ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి సీతారాంఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి న అనంతరం మాట్లాడుతూ అనారోగ్యంతో మరణించిన సీతారాం ఏ చూరి అకాల మరణం చెందటం దేశంలోని కార్మిక వర్గానికి మొత్తానికి తీవ్ర నష్టమని ఒక వై పు కేంద్రంలోఅధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలన్నిటిని రద్దుచేసి కార్మిక కోడ్లు గా మార్చిందని వీటిపై అలుపెరుగని పోరాటం చేస్తున్నటువంటి సీతారాం ఏచూరిపోవటం కార్మిక వర్గానికి తీవ్ర లోటు అని అన్నారు ఎన్నో ఏళ్లు పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోళ్లుగా మార్చటాన్నివ్యతిరేకిస్తూ ఈ కార్మిక కోడ్లు రద్దు అయినప్పుడే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివ్వాలి అని అన్నారు కావున రాబోయే కాలంలో అన్ని సంఘాల, రంగాల, కార్మికులు సీతారాం ఏచూరి సంతాప సభలను అన్ని కార్మిక వాడల్లో నిర్వహించి గణమైన నివాళులర్పించాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గద్దం స్వామి, పారేల్లి సంతోష్, అప్పారి రాము, అజయ్ కుమార్ ,రాయల రాములు, పండ్ల వర్తక సంఘం నాయకులు రాము,బాలకృష్ణ, వాసు, బాలాజీ, మురళి కృష్ణ, భూపేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా శిక్షణలు మహిళల స్వావలంబనకు సోపానాలు

### - సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పివి కాలనీ నందు సింగరేణి యాజమాన్యం నూతనంగా నిర్మించిన సింగరేణి సేవ సమితి భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం మరియు జ్యూట్ బ్యాగ్ కోర్సులను ఈ రోజు అనగా శుక్రవారం నాడు ఉచిత శిక్షణ తరగతులను మణుగూరు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మరియు డిజిఎం(పర్సనల్) %ఊ% అధికార ప్రతినిధి ఎస్ రమేష్ చే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మణుగూరు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ... మన సింగరేణిలో ఉన్నటువంటి ఉద్యోగులందరి సంక్షేమ%శీ%తో పాటు సింగరేణి ఉద్యోగ కుటుంబాల మహిళలకు, స్థానిక, పరిసర ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతి యువకులకు వివిధ వృత్తి విద్యా శిక్షణ కోర్సులకు ఉచిత శిక్షణ కల్పించటం జరుగుతుంది. అలాగే 2002 సంవత్సరం నుండి మన మణుగూరు ఏరియాలో సింగరేణి కుటుంబాలకు చెందిన మహిళలతో పాటు స్థానిక మరియు పరిసర గ్రామాల మహిళలకు కూడా అనేక రకాల వృత్తి విద్యా శిక్షణలు ఇవ్వడం ద్వారా ఎందరో మహిళలు నేడు ఇంటి వద్దనే ఉంటూ స్వయం ఉపాధి పొందుతున్నారు. వృత్తి విద్యా శిక్షణలు మహిళల స్వావలంబనకు సోపానాలు కాబట్టి మహిళలు తాము నేర్చుకున్న కోర్సులకు సంబందించిన యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగడంతో పాటు సాటి మహిళలకు జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదగాలి. ఈ వృతి విద్యా శిక్షణల ద్వారా శిక్షణ పొందిన మహిళలకు హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ వారు సర్టిఫికెట్లు కూడా అందజేయబడుతుంది కాబట్టి ఈ శిక్షణల పట్ల ఆసక్తి గల మహిళలు సింగరేణి కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వావలంబన సాధించడం ద్వారా సమాజంలో మరింత గౌరవంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విప్పలసింగారం, పైలట్ కాలనీ, పివి కాలనీ మరియు స్థానిక మహిళలు, యువతుల కొరకు నూతనంగా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్ కోర్సులు ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ చేతుల మీదుగా ప్రారంభించబడినవి. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ కవిత శ్రీనివాస చారి ఇతర ఇల్లెందు లేడీస్ క్లబ్ సభ్యులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ సేవ సెక్రటరీ శ్రీమతి షాకీరా, సేవా సభ్యులు, పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు, తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా కలెక్టర్ నీ కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ మహమ్మద్ ఖాన్



భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమూద్ ఖాన్ ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ గతంలో కేటాయించిన కుట్టు మిషన్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని కోరడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందని మన జిల్లాలో ఆలస్యం అయిందని తెలియజేశారు నిజమైన అర్హులకి గుర్తించి వారికి పంపిణీ చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కుట్టుమిషన్లను త్వరలోనే నిజమైన అర్హులకు గుర్తించి అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా,జిల్లా మైనార్టీ సెక్రటరీ గౌస్ పాషా, కొత్తగూడెం టౌన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి .అక్బర్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు గోరే బాబు, భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీమ్,బూర్గంపహాడ్ మండలం యూత్ నాయకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ ధర పలికిన లడ్డు వేలం



ఊరుకొండ న్యూస్ సెప్టెంబర్ 20 ( నిజం చెప్తాం ) ఊరుకొండ మండలం రేవల్లి గ్రామంలో లడ్డు వేలం భారీ ధర పలికింది. నిఖిలన్న యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నిమర్జనం ఘనంగా ముగిసింది. గణపతి శోభాయాత్ర ను రేవల్లి గ్రామంలో సుమారుగా 5 గంటలు నిర్వహించి కాంగ్రెస్ నాయకుల,గ్రామ ప్రజల,యువసేన సభ్యుల ఆధ్వర్యంలో రేవల్లి గ్రామ చెరువులో నిమర్జనం చేసారు.ఈ సందర్భంగా నిర్వహించిన నిఖిలన్న యువసేన గణపయ్య 20 కేజీ ల లడ్డును వేలం గ్రామానికి చెందిన వీరమల్ల మాధవులు 43,000 వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు.మరొక్క 10 కేజీ ల లడ్డును బత్తుల కృష్ణ 13,500 రూపాయలకు అదే మండపంలో ఉంచిన చిన్న వినాయకుడు లడ్డును వీరమల్ల సూరయ్య 8,000 వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష, డైరెక్టర్ ఫరీద్, మరియు కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య,ఖాజా,రొడ్డ బంగారు,జగత్ రెడ్డి, జైపాల్ రెడ్డి,బొబ్బిలి గణేష్, కురిమిద్దె జంగయ్య,కుమ్మరి అంజయ్య,వీరమల్ల పాండు, కర్రోల కృష్ణయ్య,చిన్న పెంటయ్య,ఎర్రోళ్ల పరుషరాములు,మాల కృష్ణయ్య,జంగి రెడ్డి, ఖలీల్ ఖాన్,కుమ్మరి జంగయ్య, రసూల్,ఉస్మాన్ ఖాన్, తాజుద్దీన్, జియపొద్దీన్, బురాన్, మంగలి రాజు, అమృతయ్య,సురేందర్, హన్మయ్య, శంకర్,గొల్ల వెంకటయ్య,గొల్ల నీలయ్య, శివ వెంకటయ్య, మరియు యువసేన సభ్యులు మురళి, హుసేన్, సాయి, శ్రీకాంత్, ఆమెర్,శివ,మహేష్,రామొల్ల శివ, మధు, కేశవులు,పోలే ఆంజనేయులు,పరుష రాములు,మతీన్, జమీల్,వికాస్ మరియు యువసేన సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 48 గంటల నీటి సరఫరా నిలిపివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ( నిజం న్యూస్) తేది 21-09-2024 ఉదయం 6:00 గంటల నుండీ 23-09-2024 ఉదయం 6:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది ఎందుకు అనగా మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో మరికల్ ఉరి చివర మిషన్ భగీరథ పైపులైన్ 4 ప్రదేశాలలో లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాద మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు అని మిషన్ భగీరథ అధికారులు పత్రిక ప్రకటన చేశారు

## లింగాపురంలో అగ్నిప్రమాదం.. రూ1.50 లక్షల ఆస్తి నష్ట



చర్ల సెప్టెంబర్ 21(నిజం న్యూస్) మండలంలోని గ్రామంలో గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదానికి కాకర్ల ముత్యాలరావు పూరిల్లు దగ్ధమైంది సుమారు 1.50 లక్షల విలువగల ఆస్తి ప్రమాదంలో పూర్తిగా కాలిపోయినట్లు కుటుంబ యజమాని ముత్యాలరావు తెలిపారు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిరాశ్రయులై రోడ్డున పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం. తక్షణ సహాయంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందించాలని. కుటుంబ సభ్యులు గ్రామస్తులు వేడుకుంటున్నారు

## చట్టాలపై అవగాహన సదస్సు..



తల్లాడ మండలం సత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్)...20.9.2024. నా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మెలుగు ఆఫీస్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అవేర్నెస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది యొక్క మీటింగ్ ముఖ్యంశాలు సఖి సెంటర్లో చట్టాల గురించి వినియోగదారుల హక్కులు సమాచార చట్టం చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు తదితర అంశాలపై చట్టం జరిగినది అదేవిధంగా బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంక్ లో తీసుకున్న రుణాలు ఏ విధంగా కట్టాలి కట్టలేని పక్షంలో ఏమి చేయాలి ఇన్సూరెన్స్ గురించి తదితర అంశాల గురించి చెప్పడం జరిగింది మండల మేజిస్ట్రేట్ కొన్ని విషయాలపై మరియు పోలీసు వారు కొన్ని విషయాలపై చెప్పటం జరిగింది ఈ యొక్క అవేర్నెస్ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న యేసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవేణి సుజాత కుమారి తదితరులు పాల్గొనడం జరిగినది

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డయాలసిస్ పేషెంట్లకు ఫ్రూట్స్ బ్రెడ్ పంపిణీ.



ఖమ్మం జిల్లా సత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్) 20.9.2024. నా ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బడపాటి దాసు ఆధ్వర్యంలో బ్రెడ్ ఫ్రూట్స్ పంపిణీ ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ యందు డయాలసిస్ పొందుతున్న పేషెంట్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు ఫ్రూట్స్ బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో మరియు అనాధ పిల్లలకు వృద్ధులకు వికలాంగులకు రోజుకో కార్యక్రమం చొప్పున అన్నదాని కార్యక్రమంలో బెడ్ షీట్స్ బట్టలు పంపిణీ చేస్తూ ముందుకు సాగిపోతున్న హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న యేసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆ దూరి కృష్ణవేణి తల్లాడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల సుజాత తదితరులు పాల్గొని యొక్క కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది

# మా భూములు మాకే కావాలి - ఆదివాసీ నాయకులు






## - భూములేమో ఆదివాసీలవి ఉద్యోగలేమో గిరిజననేతరులకా...
## - ఆదివాసీ జాతిని నిర్వీర్యం చెయ్యడమే సింగరేణి ఎజెండానా.?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,: సెప్టెంబర్19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి అభివృద్ధిలో ముందుండేది ఆదివాసీలేనని,సింగరేణి అభివృద్ధికి ఆదివాసీలు తరతరాలకు జీవనాధారమైనటువంటి విలువైన భూములను సింగరేణికి ఇవ్వడం వల్లేనని ... ఇప్పటికి ఇస్తూనే ఉన్నామని ఆదివాసీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులూ మాట్లాడుతూ సింగరేణికి భూములు ఇస్తే.. నా బిడ్డలకు ఉద్యోగము వస్తుందని, నా కొడుకు ఒక ప్రయోజకుడు అవుతాడని ఎంతో ఆశలతో.. సింగరేణి అభివృద్ధి కి కట్టుబడి, ఉన్న ఇండ్లతో.. సహా, భూములను ఖాళీ చేసి.. పిల్లజల్లాతో ఊర్లను వదిలి మరీ సింగరేణి కి సహకరిస్తున్నామని అన్నారు. అయినా మా ఆదివాసుల బ్రతుకులు మాత్రం మారడం లేదని తాత ముత్తాతల భూములను తీసుకొని సింగరేణి అభివృద్ధి చెందిందని చెప్పుకోవడమే తప్ప, నాడు ఆ మా భూములను తీసుకునే ముందు ఏదైతే ఒప్పందాలు చేసి, ఇచ్చిన హామీలు ఉన్నాయో, వాటి ప్రకారంగా.. మా ఆదివాసుల జీవితాల్లో వెలుగులు వేదజిమ్ముతారని భావించారన్నారు. స్వతంత్ర వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికి, ఇప్పటికీ వెనుకబాటుతనం. నాటి ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భూములను తీసుకొని, ప్రభావిత గ్రామాలలో సైతం యువతరం యొక్క తలరాతలు మారలేదన్నారు.

### ఏజెన్సీ అలవెన్స్ ఎందుకు ఇవ్వాలి.!

ఆదివాసీలకు అండగా నిలిచి, వారికి ఏమి కావాలో.. ఏమి అవసరమో.. ప్రజా అభిప్రాయం మేరకు పెస గ్రామ సభలు నిర్వహించి, ప్రజల ఆమోదాన్ని ప్రభుత్వానికి తెలియచెయ్యాల్సి ఉంటుంది. ఏజెన్సీ అలవెన్స్ తీసుకుంటున్న ప్రతి ఒక్క అధికారి కూడా.. ప్రజల పక్షాన నిలబడాలి. కానీ ప్రస్తుతం ఆదివాసీల భూములను ఎలా ఇప్పించాలి, ఆదివాసీలను గ్రామాల నుండి ఎలా ఖాళీచేపించాలి, అసలు ప్రజల తరపున తీర్మానాలు చేపించాల్సిన అధికారులు, ప్రతి ఒక్క ఒప్పందానికి సపోటర్స్ గా లేకుండా.. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, ఏ విధంగా అధికారుల వైపు మలుచుకోవాలి అనే దిశగా వ్యవహరించడం చాలా బాధాకరం. ఏజెన్సీ అంటేనే.. ఆదివాసీలు నివసించే ప్రాంతం. ఆ ఆదివాసీలకే వ్యతిరేకంగా పని చేస్తున్న ప్రభుత్వ అధికారులకు ఏజెన్సీ అలవెన్స్ ఎందుకు ఇవ్వాలి.? మాపై పెత్తనం చేసేందుకు.. మా పై కేసులు పెట్టేందుకు.. మా ఆదివాసీ గూడాలను తరిమెందుకు మా బిడ్డల భవిష్యత్తుకు ఒక ప్రశ్నార్థకంగా తయారై మా జీవితాలు విచ్చిన్నం అవుతుంటే, వీరికి స్పెషల్ ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వాలాఅని ప్రశ్నిచారు. అసలు ఎందుకు ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వాలో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ప్యాకేజీల కోసం మా పిల్లల జీవితాలను తాకట్టుపెట్టలేము..

సింగరేణికి మాత్రం ఆదివాసీల భూములు.. ఆదివాసీల వనరులు.. ఆదివాసీల ఖనిజసంపద.. ఆదివాసీల అస్థిత్వం సహా అన్నీ కావాలి. కానీ ఆదివాసీలు మాత్రం సింగరేణికి వద్దా.? 1997 సమత జడ్జి మెంట్ అయినటువంటి సుప్రీంకోర్టు ఆర్డర్ ను అమలు చేయకుండా, కనీసం స్థానిక ఆదివాసీలకు ఫ్రీయార్టీ ఇవ్వకుండా.. వలస వాదులైన గిరిననేతరులకు ఉద్యోగాలు ఇవ్వడం, ఉద్యోగావకాశాలు కల్పించడం వెనుకాల ఉన్న సింగరేణి అధికారుల ఆంతర్యం ఏమిటో.. వారు చెప్పాలి.! గిరిజననేతరులపై ఉన్న ప్రేమ గిరిజనులపై లేకపాయే.. కనీసం ఒక తాత్కాలిక ఉద్యోగాలకు కూడా పూర్తి స్థాయిలో ఆదివాసీలు నోచుకోలేని దుస్థితి నెలకొంది. కాబట్టి మాకు మా ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై కోర్టును ఆశ్రయించి మా భూములు మాకు అప్పజెప్పామని మా ఆవేదనలను తెలియజేస్తాము. అంతే కాకుండా మాకు మా పిల్లల భవిష్యత్తును, ప్యాకేజీల కోసమో.. డబ్బు కోసమో తాకట్టుపెట్టలేము. ఇంటికొక ఉద్యోగ, ఉపాధి ఖచ్చితంగా ఇస్తానంటేనే.. మా భూములు ఇవ్వడానికి సిద్ధపడతమే తప్ప.! అధికారులు చెప్పే కల్లబొల్లి మాటలకు మా ఆదివాసీల భూములు ఇవ్వము. బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తే చట్టం తనపని తాను చేసుకుంటూ..పోతుంది. చట్టం ముందు అందరూ సమానులేనని ఆదివాసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేన వజ్జ జ్యోతి బసు (రాష్ట్ర నాయకులు), మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు సోడె రవికుమార్ దొర, పూనెం నాగరాజు దొర, పూనెం రమేష్ దొర, గనిబోయిన ముత్తయ్య, ఇర్ప రవి కుమార్ దొర పాల్గొన్నారు.

# డా.విజేందర్ రావు,గుడివాడ రామ లక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలి




సెప్టెంబర్బీ20బీ( నిజం చెబుతాం): కొత్తగూడెంబీపోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తాం బీఎస్పీ రాష్ట ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్కొత్తగూడెం: పట్టణంలో ఇటీవల మృతిచెందిన అర్థో డాక్టర్ విజేందర్ రావు,నిస్వార్థ కార్మిక,రాజకీయ నాయకులు గుడివాడ రామ లక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే రెండవ అత్యంత పేరు గాంచిన చండీఘర్ యూనివర్సిటీలో ఎంఎస్ ఆర్థో పట్టా పొంది కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు విశేష సేవలు అందించి,ప్రవేట్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందికి మెరుగైన వైద్యం అందించాడమే కాకుండా రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు కుత్రిమ అవయవాలు ఉచితంగా,కుట్టుమిషన్ల్,చదువుకునే విద్యర్థులకు బల్లలు,కుర్చీలు ఉచితంగా అందించడమే కాకుండా రామచంద్ర కాలేజ్ కి అదనపు కోర్సులు తీసుకురావడంలో విశేష కృషి చేశారని,అదేవిధంగా గుడివాడ రామ లక్ష్మణులు సింగరేణి కార్మికుడిగా,కార్మిక సంఘ నాయకుడిగా,రాజకీయ నాయకుడిగా,ముఖ్యమంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడే చనువు ఉన్న ఏరోజు కూడా తన స్వప్రయోజనాల కోసం పని చేయకుండా 13 సంవత్సరాలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా నిజాయితీ గల నాయకుడిగా ఎంఎల్ఏ గా అవకాశం వచ్చినా కులం మూలంగా ఎంఎల్ఏ గా పోటీచేసే అవకాశం కోల్పోయిన పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడిన వ్యకి అని కొనియాడారు. భవిష్యత్తు తరాల వారికి వీరు చేసిన కృషి,సేవా తెలియజేయాల్సిన భాధ్యత నేటి పాలకులకు ఉందని ఇటువంటి మహోన్నతుల చరిత్ర కనుమరుగు కాకుండా ఉండాలంటే పట్టణంలోని సన్యాసి బస్తీకి...గుడివాడ రామ లక్ష్మణులు వారి బస్తీ అని,విజేందర్ గారి ఇంటి పరిసరాల్లో డా.విజేందర్ రావు గారి బస్తీలని ఏర్పాటు చేయాలని అదేవిదంగా పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో వీరి విగ్రహాలను అన్ని రాజకీయ,కుల సంఘాలను,స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని వీరి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,దాసరి జైసింగ్,నౌతన్,మురళి తదితరులు పాల్గొన్నారు

# ఆటో యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిది. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పాత మార్కెట్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రవీంద్ర వారి సభ్యులు ఆధ్వర్యంలో జేఏసీ సభ్యులమైన మేము పాత మార్కెట్ ఆటోలు గ్రౌండ్ లోపల పెట్టకుండా ఇబ్బంది పెడుతుంటే దీనిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా లోపల పెట్టుకోవడం వారికి ఈ సమస్య పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించాం. ఈ విషయంలో ఎమ్మెల్యే ఆర్డీవో తో మాట్లాడారు ఆర్డీవో ఊర్లో లేకపోవడం వల్ల ఈ సమస్యని రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల%శీ% వెంకటరావుభద్రాచలం ఆదివాసి ముద్దుబిడ్డ ఈ సమస్యను రాయల శ్రీను కొత్త మార్కెట్ ప్రెసిడెంట్ పాషా రామాలయం ప్రెసిడెంట్ మహేష్ కాకాని సురేష్ ఐటీడీఏ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య మాకు తప్పకుండా పరిష్కారం చేయాలని వినతి పత్రం అందించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో మాట్లాడతానని ఈ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# పీవీ కాలనీ సింగరేణి కంపెనీ చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 20 (నిజంచెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలోని పివి కాలనీ సింగరేణి కంపెనీ క్వార్టర్స్ చేంజ్ ఆఫ్ కౌన్సిలింగ్ ప్రక్రియ శు క్రవారం నాడు పైలట్ కాలనీ ఎంవిటిసి నందు హౌస్ ఎలట్మెంట్ కమిటీ ద్వారా నిర్వహించబడినది. ఏరియా సింగరేణి ఉద్యోగులు కుటుంబ సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న క్వార్టర్స్ కు బదులు పివి కాలని నందు ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కేటాయింపు కోరకు 114 క్వార్టర్లకు గాను 87 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఎంసి క్వార్టర్స్ 8 మంది తీసుకోవడం జరిగింది. మిగితా క్వార్టర్స్ 20 మంది తీసుకోవడం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ జి దుర్గం రామ చందర్ ఆదేశాల మేరకు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీని పరిగణలోకి తీసుకొని ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను అధికారికంగా కేటాయించడం జరిగిందని డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం వెంగళ రావు ఏఐటీయూసీ యూనియన్ నాయకులు మేకల ఈశర్ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు వి. కృష్ణం రాజు సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ క్వార్టర్స్ సెక్యూరిటీ సిబ్బంది బి. రాజేశ్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్.జి.ఎఫ్.పాఠశాల మండల స్థాయి క్రీడ పోటీలను ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జూనియర్ కళాశాల గ్రౌండ్లో ఎస్.జి.ఎఫ్. పాఠశాల మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ యువకులు,విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని,క్రీడల ఆడటం వల్ల అనారోగ్య సమస్యలు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాస సంఘం నాయకులు పూనెం వీరభద్రం, గుండు శరత్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీలోఫర్‌లో నిర్లక్ష్యపు వైద్యం...

## - అంతా ఇష్టరాజ్యం సరైన సదుపాయాలకు కరువు




హైదరాబాద్ శుక్రవారం సెప్టెంబర్ 20 ( నిజం చెపుతాం న్యూస్ ) హైదరాబాద్ నీలోఫర్ చిన్న పిల్లల హాస్పిటల్ లో అంతా నిర్లక్ష్యపు వైద్యం పట్టించుకోని డాక్టర్స్ పిల్లలకు సరైన సమయంలో ఎందుకు వైద్యం చేయడం లేదు అని ప్రశ్నిస్తే,డాక్టర్ సమాధానం ఇక్కడ పేషెంట్స్ ఎక్కువగా ఉన్నారు డాక్టర్ తక్కువ అని ఘాటుగా సమాధానం చెబుతున్నారు సామాన్య ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లలేక ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఇక్కడ మనిషిని మనిషిగా చూడకుండా వీళ్ళ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు రాత్రి 7:30 కు చేయవలసిన ఇంజక్షన్ రాత్రి 10:00 గంటలకు చేస్తున్నారు ఎందుకిలా అని ప్రశ్నిస్తే మాకు తెలుసు ఎప్పుడు ఇవ్వాలో అని అంటున్నారు, డాక్టర్ వద్దకు వెళ్తే పాపకు జ్వరం మరి ఎక్కువగా ఉంది అని, డాక్టర్ నర్స్ దగ్గరికి పంపిస్తున్నారు అక్కడికి వెళ్తే వార్డులో నర్సులు లేరు, వేరేవార్డ్ లో ఉన్న నర్సు దగ్గరికి వెళ్లి డాక్టర్ గారు పంపించారు ఇంజక్షన్ చేయండి అని చెబితే, నేను ఇంజక్షన్ చెయ్యను అక్కడున్న నర్స్ వచ్చి ఇంజక్షన్ చేస్తుంది అని సమాధానం చెబుతున్నారు ఏమి చేయలేక ఆ సామాన్య ప్రజలు అయ్యో దేవుడా ఇదేమి హింస పాపకు ఇంజక్షన్ చేయమన్నా కూడా ఇక్కడ పట్టించుకునే నాథుడు లేడు ఎందుకంటే మేము సామాన్య ప్రజలం మా మాట వినే నాథుడే లేడు ఆ దేవునితో చెప్పుకొని ఏడుస్తున్నారు ఇంత జరుగుతున్నా అన్ని చూస్తున్న నర్సులు గానీ డాక్టర్స్ గానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అసలు మానవత్వం అనేది ఉందా లేదా అనేది ఒక్కోసారి ఆలోచించాల్సి వస్తుంది , ఇక్కడ నుంచి పాత నిలోఫర్ బిల్డింగ్ జి7 కు పంపించారు అక్కడ నాలుగు గంటల ఉంచి మళ్లీ మీరు ఈ స్ ర్ యూనిట్ 7 కి పాపని తీసుకుని వెళ్ళండి కేసు షీట్ రాశారు సాయంత్రం నాలుగు గంటలకు యూనిట్ 7 పాపని తీసుకొని వస్తే రౌండ్స్ లో ఉన్న డాక్టర్ దగ్గరికి అందరి తర్వాత చూయించుకోవడానికి వెళ్తే ఇప్పుడు ఎందుకు వచ్చారు నేను ఇప్పుడు చూడను రేపు ఉదయం చూస్తాను అని అంటున్నారు ఇదేనా మీరు ప్రజలకు చేసే వైద్యం మేము గరీబోళ్లం అని మమ్మల్ని ఇంత చులకనగా మర్యాద ఇవ్వకుండా మాట్లాడతారా సరే మీరు ఇక్కడ వైద్యం చేయరు డిశ్చార్జ్ ఇవ్వండి అంటే అలా కుదరదు మీరు సంతకం పెట్టి నీ బాధ్యత తోటి తీసుకెళ్లండి పాపను అని డాక్టర్ అంటారు ఇదెక్కడి న్యాయం ఇదేనా ప్రజలకు మీరు చేసే వైద్యం వార్డులో ఎక్కడ చూసినా స్థలం లేదు పేషంట్లతో ఒక్కొక్క బెడ్ పై నలుగురు లేదా ముగ్గురు నీ ఉంచారు కిందయిన పాపను పండుకో పెడదామంటే స్థలం లేదు వార్డు బయట ఉన్న ఖాళీ స్థలంలో పేషెంట్ ని తీసుకుని కూర్చుంటే సెక్యూరిటీ వాళ్లు వాళ్ల ప్రతాపం చూపిస్తున్నారు ఆడవాళ్లు చిన్న పిల్లలు అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లుగా తిడుతున్నారు రాత్రి మొత్తం నిద్రలేక చిన్న పిల్లలను పేషెంట్లను ఎత్తుకొని నరకయాతన అనుభవిస్తున్నారు సామాన్య ప్రజలు, ఉదయాన్నే ఇక ఇక్కడ ఉంటే మా పిల్ల ప్రాణాలకే ప్రమాదం అనుకొని డిశ్చార్జ్ తీసుకొని వెళ్ళిపోతున్నారు ఈ ఆసుపత్రిలో తాగడానికి మంచి నీళ్లు లేవు వాష్ రూమ్ వెళ్లాలన్న అది ఎన్ని నెలల నుంచి శుభ్రపరచలేదు తెలియదు పేషెంట్ తో ఉన్న బంధువులు ఇలా అంటున్నారు పేషంట్ కంటే ముందు మేము కూడా పేషంట్ లాగా తయారవుతాం ఇక్కడ ఉంటే అని ముమ్మాటికీ ఇది పైసలు ఉన్నోళ్ల పాలన గరీబోళ్లను కన్నీళ్లు పెట్టించే పాలన, ఇకనైనా దయచేసి ఉన్నతాధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని పేషెంట్ బంధువులు మరియు ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

## - డీప్యూటీ డీఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేత



చేవెళ్ల, సెప్టెంబర్ 20 (నిజం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలో రెండో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన కొందరు గ్రామపెద్దలు శుక్రవారం డీప్యూటీ డీఎంహెచ్ఓ దామోదర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇక్కడ వైద్యకేంద్రం ఏర్పా టు చేసినట్లయితే గుండాల, లక్ష్మీగూడ, సాయిరెడ్డి గూడ, నారాయణదాస్ గూడ, మల్లారెడ్డి గూడ, ఎర్రోని కోటాల, పల్గుట్ట గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామంలో మాత్రమే ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు వైద్యం కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే సమయానికి వారికి వైద్యం అందకుండా ప్రాణపాయ స్థితిలో ఉంటున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి కందవాడలో నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని డీప్యూటీ డీఎంహెచ్ఓకి వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మురళీధర్ రావు...



గండిపేట్, సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం ని తీసుకోవాలని బిజెపి జాతీయ మధ్య ప్రదేశ్ ఇంచార్జ్, మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు పిలుపునిచ్చారు. శు క్రవారం గోషామహల్ నియోజకవర్గం బేగం బజార్ డివిజన్ 9,10,11బూత్ పరిధిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నారని దీంతో ప్రజలందరూ మోడీ వైపు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్, కార్పొరేటర్ లాల్ సింగ్, కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, మజ్జ పూర్ణ పూర్ణచందర్రావు, గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ్వీర్ సింగ్, గోషామాయిల్ కన్వీనర్ కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మండల స్థాయి క్రీడలలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థులు

## - క్రీడాకారులను అభినందించిన కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 20 నిజం చెబుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మండలంలోని జనంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మండల స్థాయి క్రీడలలో రాధిక స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం అన్నారు. రాధిక స్కూల్ విద్యార్థులు 10వ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు క్రీడలలో కూడా ముందుంటారని ఈ మండల స్థాయి క్రీడల్లో రుజువైందన్నారు. ప్రతిరోజు క్రీడలు, వ్యాయామం వల్ల మానసిక స్థితి మెరుగుపడడంతోపాటు శరీరం దృఢంగా తయారవడం వల్ల ప్రతి రోజూ చురుకుగా ఉంటారని అన్నారు. ఈ మండల స్థాయి క్రీడలలో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా మండల స్థాయి నుండి జోనల్ స్థాయి క్రీడలకు సీనియర్ విభాగంలో ఏడుగురు క్రీడాకారులు జూనియర్స్ విభాగంలో ఆరుగురు క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపల్ సాజీమన్, పి ఈ టి మహేష్, ఇంచార్జ్ టీచర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు గెలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అణు వర్ణపట మాపక శాస్త్రం పై అవగాహన సదస్సు




భద్రాచలం సెప్టెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచరసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అను వర్ణ పటమాపక శాస్త్రం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డాక్టర్ బి.చంద్రమౌళి రిటైర్డ్ అసోసియేట్. ప్రొఫెసర్. మాట్లాడుతూ అనువర్ణపటం అనేది రసాయన శాస్త్ర మెటీరియల్ సైన్స్ మరియు భౌతిక శాస్త్రాల్లో ఒక ప్రాథమిక అన్వేషణ సాధనం, ఇది పదార్థం యొక్క కూర్పు, భౌతిక నిర్మాణం మరియు ఎలక్ట్రానిక్ నిర్మాణాన్ని కనుగొనడానికి ఉపయోగపడుతుందని విద్యార్థులకు అవగాహనను కలిగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జే మాధవి డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ అరుణ కుమారి డాక్టర్ నాగేశ్వరరావు తేజస్విని కావ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




( నిజం న్యూస్ ) షాద్ నగర్ : షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో సమావేశ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి పూనమ్ డిప్యూటీ డిఎంహెచ్వో విజయలక్ష్మి ,షాద్నగర్ డివిజన్లోని వివిధ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లోని డాక్టర్లు, స్టాఫ్ నర్స్, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సమస్యను పరిష్కరించలేని జిహెచ్ఎంసి అధికారులు

## - ప్రజలు ఫోన్ చేసి చెప్పినా నిధుల పట్ల నిర్లక్ష్యం




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ సెప్టెంబర్ 20 శుక్రవారం( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ లోని న్యూ హాఫిజ్ పేట్ మరియు బి బ్లాక్ వెళ్లే దారిలో మురికి కూపంలో మారింది బస్తీ ప్రజలు తమకు తెలిసినా కొందరు అధికారులకు ఫోన్ చేసి చెప్తే ఇప్పుడు బండి లేదు బండి వచ్చిన తర్వాత తీస్తాము అని సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు కొంతమంది ఉన్నతాధికారుల దృష్టిలోపం నిర్లక్ష్యపు వైఖరి అవసరం ఉన్న ప్రదేశంలో శాశ్వత పరిష్కార మార్గాలు చూపకపోవడం వల్ల క్రింద స్థాయి ఉద్యోగుల కి సరైన సూచనలు ఇవ్వకపోవడం చేత కొన్ని ప్రదేశాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి బస్తీల్లో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు అనేక మార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంపై విధుల పట్ల వారి నిర్లక్ష్య వైఖరి కనబడుతుంది చెత్త కుప్పలు మురికి మురుగు పేరుకపోయినా ప్రదేశాల్లో నివాసాలు ఏర్పరచుకొని మేమున్నామంటూ ఇంటింటికి వెళ్లి వాటి ప్రతాపం చూపిస్తూ డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులను వ్యాపింపజేస్తూ మనుషుల ఆరోగ్యాలతో ఆడుకుంటూ ఉంటున్నాయి ఈగలు,దోమలు కొన్ని సమయాల్లో అయితే మనుషుల ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన సంఘటనలు ప్రాణాలు వదిలిన సంఘటనలు ఉన్నాయి ఎన్నో సంఘటనలు జరుగుతున్న రోజురోజుకీ డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయి వీటిని అరికట్టాలంటే ముందుగా పరిసర ప్రాంతాల్లోని మురుగు చెత్త చదరాన్ని తొలగించాలి అవసరమైన చోట శాశ్వత పరిష్కార మార్గ పనులు చేపట్టాలి ప్రేమ్ నగర్ వీధి నెంబర్ నాలుగు లోని విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రతిరోజు చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి అలాగే ప్రేమ్ నగర్ బి బ్లాకు వెళ్లే దారిలో కొన్ని రోజుల నుంచి చెత్త కుప్పలు అలాగే ఉన్నాయి దీనికి కారణం ఉన్నతాధికారుల దృష్టిలోపం నిఘా వైఫల్యం అని చెప్పవచ్చు సరైన సమయంలో నిర్ణయాలు చర్యలు తీసుకోకపోవడం అనవచ్చు అందువల్లనే మా బస్తీలు మురికి కూపంలో మారాయని బస్తీ ప్రజలు మండిపడుతున్నారు ఇకనైనా దయచేసి జిహెచ్ఎంసి అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బస్తీ ప్రజలు కోరుచున్నారు

# భూసేకరణలో రైతుల సహకారం ఫోర్త్ సిటీ అభివృద్ధికి నాంది

## - మహానగర రూపకల్పనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి.

## - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి:ఓఆర్ఆర్ నుండి ఆర్ ఆర్ ఆర్ వరకు 300 ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం సర్వే పూర్తి అయిందని (గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఎలైన్ మెంట్) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న కేఎల్ఆర్ రెవెన్యూ, హెచ్ ఎమ్ డిఎ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఫోర్త్ సిటీ రాకతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి కానుందని అన్నారు. అందువల్ల ప్రజలు, రైతులు ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.రావిర్యాల , కొంగరకుర్ధు కలెక్టరేట్ వెనుక భాగం మీదుగా మీరా?న్ పేట బేగరికంచే (19కి.మీ) నుంచి ఆర్ఆర్ఆర్, వరకు కు దాదాపు 42 కి. మీ మేర 300ఫీట్ల రోడ్డుకు సర్వే కొనసాగిందని ఆయన తెలిపారు. రోడ్డు నిర్మాణానికి హెచ్ ఎమ్ డిఎ సర్వే రిపోర్టు రాగానే ఉన్నతాధికారులు భూ సేకరణ నోటిఫికేషన్ ఇస్తారని కేఎల్ఆర్ తెలిపారు.ఈ మహాయజ్ఞంలో ప్రభుత్వం తోపాటు రైతన్నలు పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ ఒక్కరూ నష్టపోకుండా అందుకు తగిన విధంగా న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేఎల్ఆర్ రైతులకు భరోసాను కల్పించారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీశ్..




మాడ్గుల సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం): జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మాడ్గుల మండల సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీశ్ అన్నారు,ఈ నెల 18 నుండి 28వ తేదీ వరకు అమనగల్లు కోర్టులో జాతీయలోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు, ఈ లోక్ అదాలత్ లో పలు రకాల పాత కేసులను పరిష్కరించుకోనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని కేసులు కలిగిన ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు,గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదైన వారు ,క్రిమినల్ కేసులు.సివిల్ కేసులు,భూ తగాదల కేసులు,యాక్సిడెంట్ కేసులు,కుటుంబ తగాదాల కేసులు,చిన్న చిన్న దొంగతనాల కేసులు,ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు,ఎవరు ప్రతీకారాలకు పోకుండ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు,స్నేహాభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని కేసును పూర్తిగా తొలగించుకునే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. చట్టసమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే దీని ముఖ్య ఉద్దేశమని సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీశ్ అన్నారు.

# బదిలీపై వెళ్లిన డివిజన్ సంచాలకులు సుజాత కు ఘన సన్మానం





మహేశ్వరం, సెప్టెంబర్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం డివిజన్ మాజీ సంచాలకులు సుజాత రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని సహకార బ్యాంక్ చైర్మన్ మంచే పాండు యాదవ్ అన్నారు. శుక్రవారం వత్తుల రఘుపతి కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ బదిలీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని బదిలీలను లెక్కచేయకుండా సేవలను కొనసాగించాలని ఆయన తెలిపారు. వృత్తిపరంగా ఎన్నో ఒత్తిడిలు ఉన్న ఒక రైతు పక్షపాతిగా ఆమె ఎన్నో సేవలను అందించారని ఆమె సేవలను ఆయన కొనియాడారు. ఆమె మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు ఆమె అందించిన సేవలు అమోఘమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా విచ్చేసిన డివిజన్ సంచాలకులు సుధారాణి రైతులకు, ప్రోత్సాహకాలు అందించి మేలు చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వరం ఏవో నాగమణి, కందుకూరు వ్యవసాయాధికారులు ఏవో కృష్ణమోహన్, లావణ్య ,జంగారెడ్డి మహేశ్వరం డీలర్లు మహేందర్, శ్రీకాంత్, వేణుగోపాల్, రాఘవేందర్ ,మాధవరెడ్డి, కృష్ణ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంటమల్ల బాలయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 20 నిజం, న్యూస్ ప్రతినిది: మాజీ ఎంపీపీ పెంట మల్ల స్నేహ సురేష్ తండ్రి పెంట మల్ల బాలయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తుక్కుగూడ లోని వారి నివాసంలో పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జల్లల లక్ష్మయ్య, కౌన్సిలర్లు సప్పిడి రాజు ముదిరాజ్, బాధావత్ రవి నాయక్, రెడ్డి గళ్ళ సుమన్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, వీరస్వామి గౌడ్, ముప్పడి శ్రీధర్ గౌడ్, యాదగిరి, నరసింహ గౌడ్, అనిల్ చారి, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బంటు రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఎంపికవ్వడం అభినందనీయం

## - వివేకానంద విద్యాసంస్థ చైర్మన్ కొరదల నరేష్




చేవెళ్ల, సెప్టెంబర్ 20 (నిజం న్యూస్) :బాల్ బాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ వివేకానంద విద్యాసంస్థ విద్యార్థులు మూడో స్థానంలో ఎంపికవ్వడం అభినందనీయమని ఆ విద్యాసంస్థ చైర్మన్ కొరదాల నరేష్ అన్నారు. బాల్ బ్యాడ్మింటన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల ఈసీఐఎల్ ఏఎస్ రావు నగర్ మారుతి గ్రౌండ్ లో బాల బాలికల విభాగంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న హారిక, నిహారిక, చరిత, అనన్య, అభిఘ్న, సాత్విక్ లు ఉత్తమ ప్రతిభ కనబరచి, ఈ మధ్య బాలికల విభాగంలో కూకట్ పల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ స్కూల్ విద్యార్థినిలు హారిక, నిహారిక, చరిత, అనన్య, అభిఘ్నులు మూడో స్థానంలో ఎంపియ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిలను గురువారం స్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో చైర్మన్ నరేష్ అభినందించి మెమొంటోలు అందించారు. అనంతరం స్కూల్ చైర్మన్ కొరదాల నరేష్ మాట్లాడుతూ.. బాల్ బ్యాడ్మింటన్ పోటీలో తమ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తా చాటి, రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని మూడో స్థానానికి ఎంపికవ్వడం తమ స్కూల్ కు ఎంతో గర్వకారణమని అన్నారు. తమ విద్యార్థులు ఇలాంటి ప్రతిభ కనబరచడానికి శిక్షణనిచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రానించాలని పేర్కొన్నారు. మున్ముందు దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారు చేయుటలో తమ విద్యాసంస్థ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ బృందం, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట రోడ్ లో వినాయక నిమజ్జనం లో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



- ఘన స్వాగతం పలికిన స్థానిక కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ షాద్నగర్ మున్సిపల్ నిజమ న్యూస్ పరిధిలోని కేశంపేట రోడ్డు 22 వార్డు రతన్ కాలనీలోని రుద్రాక్ష యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , స్థానిక కౌన్సిలర్ నడికూడ సరితా యాదగిరి యాదవ్ తో కలిసి లడ్డూ వేలంలో దక్కించుకున్న వారికి శాలువా కప్పి లడ్డును అందజేశారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నిమజ్జన ఏర్పాట్లను చేసిన రవి పంతులును ఎమ్మెల్యే అభినందించారు. రుద్రాక్ష యూత్ అసోసియేషన్ షాద్ నగర్..పెద్ద లందు..70000/-కన్నా నందిగామ చిన్నలందు..42000/-అరుణ్ కుమార్కలిశాం ..16000/- అలువాల దర్శన్ గౌడ్ శాలువా..5000/-శివా చారి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నడికూడా సరిత యాదగిరి యాదవ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బసవమప్ప, బాబర్ ఖాన్, అందే మోహన్, నడికూడా యాదగిరి యాదవ్, ముబారక్,నర్సింలు యాదవ్ , విప్పరి నరేష్, రాజు, రుద్రాక్ష యూత్ సభ్యులు ,కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

## - సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీష్..



మాడ్గుల సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన సాటు కుమార్, అతని స్నేహితుడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు తేదీ 19 గురువారం నాడు యాచారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కోర్ర రాజు అనే వ్యక్తిపై వ్యక్తిగత కారణాలతో మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన సాట్ కుమార్ అతని స్నేహితుడు కర్రలతో దాడి చేయడంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ సంఘటనపై ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకొని ఘర్షణకు గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకుని నిందితులపై చట్టప్రకారం శిక్ష పడే విధంగా ఏసిపి రాజు తగు చర్య తీసుకుంటామని తెలిపినట్టు మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీష్ వెల్లడించారు.

# కలకొండ ఓటర్ జాబితా సవరించాలని గ్రామస్తుల ఆరోపణ



మాడ్గుల సెప్టెంబర్ 20( నిజం చెపుతాం): మండల పరిధిలోని కలకొండ గ్రామంలో ఇటీవల నూతనంగా విడుదల చేసిన ఓటర్ జాబితాలో పలు పొరపాట్లు జరిగినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొంత మంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు పాత ఓటర్ జాబితాలో 238వ బూతులో 48 మంది 239లో 38 మంది 240లో 18 మంది మరణించగా వారి పేర్లు తొలగించ కుండ ఓటర్ జాబితాలో నమోదైనట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం సవరించిన ఓటర్ జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన జాబితాలో కూడా దాదాపు 65 మంది ఓటర్లు మరణించిన పేర్లు నమోదయి ఉన్నాయని,అదేవిధంగా కొంతమంది గ్రామానికి చెందిన ఓటర్ల పేర్లు (రెండు చోట్ల)వేరు వేరు ప్రదేశాలలో నమోదయి ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల అందరినీ ఒకే వార్డులో ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఓటర్ జాబితాను సవరించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# క్వారీ వ్యవస్థతో కోట్ల వ్యాపారం తారు ప్లాంట్ల ఏర్పాటుతో మరో దోపిడీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి తోగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్వారీ వ్యవస్థ ప్రజల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లిందని సేవాలాల్ సేన అభ్యంతరం వ్యక్తం చేసింది. శుక్రవారం పట్టణ పరిధి కేటీపీఎస్ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ భవన్లో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పరమేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన, యువసేన జిల్లా అధ్యక్షులు మా లోతు శివ నాయక్, బానోత్ భరత్ నాయక్ లు మాట్లాడుతూ.. ఏజెన్సీలో గిరిజనేతర పెత్తనం ఇటీవల కాలంలో తీవ్రతరమైందన్నారు. గిరిజనుల పేరుతో గిరిజనేతర బడా బాబులు అడ్డుకోలు దోపిడీకి పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. తోగ్గుడెం ఏజెన్సీలో 1/70 రూల్స్ కి వ్యతిరేకంగా గిరిజనేతర వర్గాలు కోట్ల వ్యాపారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బాంబులు పేల్చి, కంకర ను సేకరించడం వెనుకున్న అధికార వర్గాల నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఒకడుగు ముందు కేసిన క్వారీ యాజమాన్యాలు తోగూడెం లోనే తారు ప్లాంట్లు ఏర్పాటు చేసి విచ్చలవిడి వ్యాపారానికి తెర లేపారని మండి పడ్డారు. బాంబు బ్లాస్టింగ్, తారు ప్లాంట్ల ఏర్పాటుతో పలు గృహాలు విధ్వంసానికి గురవడంతోపాటు ఆదివాసి ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. పర్మిషన్ లేని ప్లాంట్లను తక్షణం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మిషన్ ఇచ్చిన అధికారులను తక్షణం విధులోంచి తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సేవాలాల్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి బాయ్, జిల్లా, మండల భాద్యులు పాల్గొన్నారు.

# మానుకోట వనజీవీ దైద వెంకన్నకు విశిష్ట సేవారత్న పురస్కారం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20,( నిజం న్యూస్). గుంటూరు జిల్లా కేంద్రంలో అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసిన కార్యక్రమాలకు గాను మహబూబాబాద్ జిల్లా కేంద్రనికి చెందిన హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం అందుకోనున్నారు.గుంటూరు టౌన్ బ్రాడిపేటలోని సీపీఐ కార్యాలయంలో సెప్టెంబర్ 29 ఉదయం జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేస్తామని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావు తెలిపారు.ఈ అవార్డు వచ్చిన సందర్భంగా సంఘమిత్ర కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్ర పర్యావరణ ప్రేమికులు.పలువురు ప్రముఖులు వెంకన్నను అభినందించారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి కృషిచేసిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ధై ద వెంకన్న. ట్రస్ట్ చైర్మన్ కు కూడా వెంకన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛతాహి సేవా2024, కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20,( నిజం న్యూస్)సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక 34వ వార్డులో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,స్థానిక వార్డు కౌన్సిలర్ గద్దె నీరజ రవి.ఈ సందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీలు స్రవంతి, నీల, అంగన్వాడీ సరస్వతి, రాము, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.